

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 11 మార్చి 2026 పేజీలు 8


# రోడ్డు ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

**- రహదారుల భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** జిల్లాలో రహదారుల పై ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు తగు జాగ్రత్త లు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు రహదారి భద్రతా కమిటీ సమావేశంలో భాగంగా రహదారి భద్రతా చర్యలపై జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా రహదారి భద్రతా కమిటీ సభ్యులు, పోలీసు శాఖ, జాతీయ రహదారుల శాఖ, ఇంజినీరింగ్, వైద్య, రవాణా శాఖలతో పాటు ఇతర సంబంధిత విభాగాల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో జాతీయ రహదారులు ఎన్ హెచ్44, ఎన్ హెచ్ 167 ల పై గుర్తించిన 25 బ్లాక్ స్పాట్ల వద్ద ఏర్పాటు చేయవలసిన హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, బారికేడ్లు విషయం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీనికి స్పందించిన అధికారులు నిర్దేశించిన అన్ని పనులు పూర్తి చేశామని, అక్కడక్కడ మిగిలిన కొన్ని పనులను 15 రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. బాలానగర్ మండలంలోని ఎన్‌హెచ్-44పై నిర్మాణంలో ఉన్న బాలానగర్ ఫ్లైఓవర్ పనుల పురోగతిపై చర్చించగా, జాతీయ రహదారుల అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు ఆ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, రంగారెడ్డి గూడ జంక్షన్, పోలేపల్లి సెజ్, మాచారం ఎక్స్ రోడ్ వద్ద రంబుల్ స్ట్రిప్స్ , స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు పనులు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఆ పనులను కూడా తదుపరి 15 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాజాపూర్ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టే విషయంలో, ఇప్పటికే బాలానగర్ వద్ద పనులు జరుగుతున్న నేపథ్యంలో ఎన్‌హెచ్-44పై ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పోలీసు అధికారులు కలెక్టర్ కు తెలుపగా, దీనిపై స్పందించిన కలెక్టర్, జాతీయ రహదారులపై ఎలాంటి నిర్మాణ పనులు ప్రారంభించినా, నేషనల్ హైవే అథారిటీ అధికారులు ముందుగా పోలీసు శాఖకు సమాచారం ఇవ్వాలని, తద్వారా ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టి ట్రాఫిక్ సమస్యలు రాకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా మిడ్జిల్ మండలంలోని ఎన్‌హెచ్-167పై ఉన్న మన్ననూర్ టోల్ ప్లాజా వద్ద పెద్ద పరిమాణంలో స్పష్టంగా కనిపించే విధంగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. జడ్చర్ల నుండి గంగాపూర్ గ్రామ జంక్షన్ వరకు ఉన్న రహదారి మార్గంలో అవసరమైన చోట్ల రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని రోడ్లు-భవనాల , జాతీయ రహదారుల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే జడ్చర్లలోని సిగ్నల్ గడ్డ వంతెన వద్ద ప్యాచ్ వర్క్ చేయాలని, తద్వారా ట్రాఫిక్‌ను మళ్లించి రద్దీని తగ్గించేందుకు పోలీసులకు సౌలభ్యం కల్పించాలని సూచించారు. ఎన్‌హెచ్-44పై ముదిరెడ్డి పల్లి వద్ద ప్రతిపాదిత అండర్‌పాస్ నిర్మాణం విషయమై నేషనల్ హైవే అథారిటీ అధికారులు మరియు పోలీసు శాఖతో కలిసి సంయుక్తంగా స్థల పరిశీలన చేసి సాధ్యతను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ముదిరెడ్డి పల్లి నుండి పోలేపల్లి సెజ్ ప్రాంతానికి వాహనాలు తప్పు దిశలో ప్రయాణించడం నివారించేందుకు సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బూరెడ్డిపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కొనసాగుతున్న మహబూబ్‌నగర్ - కర్నూల్ జాతీయ రహదారి మార్గంలో మరిన్ని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న జాతీయ, రాష్ట్ర రహదారులపై కూడా వెంటనే అవసరమైన చోట జీబ్రా క్రాసింగ్లు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని రోడ్లు-భవనాల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఉన్నాయా లేదా అన్న అంశాలను కలెక్టర్ అధికారులను అడిగారు. దీనికి స్పందించిన రవాణా శాఖ అధికారులు గత నెలలో 45 వాహనాలను తనిఖీ చేసి 8 ఉల్లంఘన కేసులు నమోదు చేశామని తెలిపారు. అలాగే ఆటోరిక్షాలలో అధిక లోడింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చలాన్లు విధిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ వద్ద కొంతమంది మైనర్ బాలురు బైక్‌లపై వచ్చి పాఠశాల విద్యార్థినులను వేధిస్తున్నారనే ఫిర్యాదు అందిందని పేర్కొన్నారు. దీనిపై పోలీసులు షీ టీమ్స్‌ను నియమించి పాఠశాలల వద్ద నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇన్చార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జెడ్పీ సి.ఈ.ఓ, ఇంఛార్జ్ డి.పి.ఓ వెంకట రెడ్డి, అడిషనల్ ఎస్.పి రత్నం, జిల్లా రవాణా అధికారి రఘు, ఆర్ & బి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సంధ్య, మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామానుజుల రెడ్డి, నేషనల్ హైవే అథారిటీ ఇండియా అధికారాలు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## పి ఎం శ్రీ జడ్పీ హైస్కూల్లో పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు : జి విజయలక్ష్మి

### ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రివర్యులు మరియు ఐఏఎస్ అధికారి



దామరగిద్ద సూర్య న్యూస్ : జీవితంలో ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలన్నారు రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. దామరగిద్ద మండల కేంద్రంలోని పీఎం శ్రీ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి విజయలక్ష్మి పోషల్ నారాయణ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మనకు విద్య నేర్పిన గురువులకు ఘనంగా వీడ్కోలు పలికే సంస్కృతీ మనదన్నారు. ప్రతీ ఒక్కరు తల్లిదండ్రులతో సమానంగా గురువులను గౌరవించాలన్నారు. విద్యార్థులను సమాజంలో అత్యున్నత స్థానంలో ఉండేలా తీర్చి దిద్దేది ఒక్క గురువు తోనే సాధ్యమని తెలిపారు. తరగతి గదిలో టీచర్లు పాఠాలు చెప్తున్నప్పుడు శ్రద్ధగా వింటే మీరు ఉత్తమ విద్యార్థులుగా రాణించగలుగుతారని హితబోధ చేశారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. మేము ఏదైనా సాధించగల్గుతామన్న సంకల్పం విద్యార్థులకు ఉండాలన్నారు. రాబోయే రోజుల్లో పోటీ ప్రపంచం లో ఎదురయ్యే సవాళ్ళను అధిగమించే శక్తి విద్యార్థులకు రావాలని మంత్రి ఈసందర్భంగా ఉద్ఘాటించారు.సమయం చాలా విలువైందని, ఆ సమయాన్ని మనం ఎంత చక్కగా ఉపయోగించుకుంటే అంత జీవితంలో పైకి ఎదగగలుగుతామని మంత్రి వెల్లడించారు. అదేవిధంగా తన కుటుంబ సభ్యుల్లో ఒకరైన తన అల్లుడు రాహుల్ ఐఏఎస్ ఐటిడిఏ భద్రాచలంలో కలెక్టర్గా కొనసాగుతున్నారని తను కష్టపడి చదివి కలెక్టర్ అయ్యాడని నేను వ్యవస్థ ను చదివాను కాబట్టే బీద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నానని తెలిపారు.

మిగతా 2లో

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి**





**దేవరకద్ర సూర్య న్యూస్ :** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రైతును రాజుగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అంటూ ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి అన్నారు.దేవరకద్ర నియోజకవర్గం : దేవరకద్ర మండలం మంగళవారం నాడు జినుగురాళ్ల గ్రామంలో 30 లక్షల నిధులతో ఆహార ధాన్యాల నిలువ గోదాం నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి. శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే రైతులకు ఎన్నో నష్టాలు జరిగాయని ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రైతుల అభివృద్ధి చెందాలని రాజుగా చూడాలన్న. అది కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని వారు అన్నారు. గత మొన్న జరిగిన సంఘటనలో ఈ గోదాం ప్లేసులో 200 మొక్కలు కూల్చివేశారని తప్పుడు ప్రచారం చేస్తూ. ప్రజలను మభ్యపెట్టి పబ్బంగడిపారు. ఏదైనా సరే సంఘటన స్థలానికి వచ్చి చూడాలి కావాలని లేనిపోని సంఘటనలు సృష్టిస్తే ఎవరు ఊరుకునేది లేదు అని వారుఎ అన్నారు. ఇప్పటివరకు జినగరాల గ్రామానికి బీటీ రోడ్లు అంగన్వాడి బిల్డింగ్. మరియు మహిళలకు ఉచిత బస్సు ఇలా ఎన్నో ఏర్పాటు చేశామని మరెన్నో గ్రామానికి అభివృద్ధి పనులు తీసుకువస్తామని వారు అన్నారు. ఇప్పుడు నూతన గోదాం ప్రతి ఒక్కటి ఇస్తామని వారు తెలియజేశారు..

అనంతరం సీసీ కుంట, కౌకుంట్ల, దేవరకద్ర మండలాల రైతులకు స్పింక్లర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమ్మరి నాగమ్మ సాయిలు.. ఉపసర్పంచ్ నరహరి గ్రామపతి అధ్యక్షులు యుగేందర్ రెడ్డి దేవరకద్ర మండల అధ్యక్షులు అంజల్ రెడ్డి. కౌకుంట్ల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి. జింగరాల గ్రామ వార్డు మెంబర్లు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులు ఎంపీడీవో ఎమ్మార్వో. ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
బుధవారం
11 మార్చి 2026

## పి ఎం శ్రీ జడ్పీ హైస్కూల్లో పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు : జి విజయలక్ష్మి

### ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రివర్యులు మరియు ఐఏఎస్ అధికారి

(మొదటిపేజీ తరువాయి)





ఈ ప్రాంత అభివృద్ధి లో నా భూమిక ఉండాలనే తలంపు తో మక్తల్ -నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. నా ప్రాంతం గురించి చట్ట సభల్లో మాట్లాడి సాధించుకోవాలని అనుకునే వాడినని...ఆ భగవంతుడి దయ తో, మక్తల్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే గా, మంత్రి గా ఇప్పుడు ఆ అవకాశం వచ్చిందని మంత్రి వెల్లడించారు. ఎత్తిపోతల పథకంలో భూమి కోల్పోయిన భూ నిర్వాసితులకు ప్రభుత్వం ఎకరానికి 20 లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకుందని గుర్తు చేశారు. ఈ ప్రాంతశీలో వ్యవసాయానికి ప్రతీ ఎకరాకు నీళ్ళిచ్చే బాధ్యత నేను తీసుకుంటానని మంత్రి తెలియజేశారు.గతంలో ఈ ప్రాంతం నుండి వలసలు పోయి బతికేవారని కానీ ఇప్పుడు ఇక్కడికే బ్రతకడానికి వలసలు రావాలని కొనియాడారు. అంతేకాకుండా మెయిన్ రోడ్ నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు సిసి రోడ్డు అలాగే పాఠశాల ప్రహరీ గోడ మరియు స్టేజి ఏర్పాటు కు వెంటనే ఆదేశాలు జారీ చేశానని రాబోయే అకాడమిక్ సంవత్సరంలో పాఠశాల ఓపెనింగ్ వరకు పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మంత్రి తో పాటు భద్రాచలం ఐటీడీఏ కలెక్టర్ రాహుల్, నారాయణపేట అడిషనల్ కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి ఆర్ డి ఓ రాంచందర్ నాయక్,డీఈఓ గోవింద రాజులు, ఎం ఈ ఓ ఎస్. కృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. సురేష్ మండల తాహసిల్దార్ తిరుపతయ్య , ఎంపీడీవో సాయి లక్ష్మి మాజీ పిఎసిఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప దామరగిద్ద సర్పంచ్ కనికి రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు శంభు లింగం తో పాటు వారి బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పియులో ఘనంగా సావిత్రి భాయ్ వర్ధంతి



**మహబూబ్ నగర్ పియు సూర్య న్యూస్ :** మంగళవారం పాలమూరు విశ్వవిద్యాలయం యూనివర్సిటీ పీజీ కాలేజీలో సావిత్రిబాయి పూలే 139 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ పీజీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ డి. మధుసూదన్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మన్నెముని కృష్ణయ్య గహాజరై ప్రసంగించారు. డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ,150 సంవత్సరాల క్రితము పరిస్థితులు మహిళలు విద్యకు దూరంగా ఉన్నటువంటి కాలములో జ్యోతిరావు పూలే గారు స్వయంగా తన భార్యకి చదువు నేర్పించి తరువాత పెదప్రజలు జీవించే ప్రదేశాలలోకి వెళ్లి సావిత్రి భాయ్ పూలే మహిళలకి చదువు నేర్పించేవారు అలా కొన్ని పాఠశాలలు ఏర్పాటు చేసి. మహిళలకి చదువు నేర్పించినారు అని అన్నారు. మన్నేమోని కృష్ణయ్య గ మాట్లాడుతూ ,మహిళలు సావిత్రి భాయ్ పూలే చూపిన మార్గంలో నడవాలి అని ప్రస్తుతము మహిళలు సావిత్రి భాయ్ పూలేను ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదువు కొని జీవితంలో స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. పర్వతాలు కె. మాధురి మెహన్, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూం కాలనీ సమస్యలు పరిష్కరించాలి

### - సిపిఎం నగర కార్యదర్శి బొల్లె చంద్రకాంత్



**పాలమూరు సూర్య న్యూస్ :** డివిటి పల్లి లోని డబల్ బెడ్ రూమ్ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నగర కార్యదర్శి బొల్లె చంద్రకాంత్, నాయకులు కడియాల మోహన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీ లో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎగుడుదిగుడుగా నిర్మించారని, సీసీ రోడ్లు వేయలేదని, ఫలితంగా వర్షాలు వచ్చినప్పుడు భూమి కోతకు గురై గుంతలు గుంతలుగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సరైన రోడ్డు సదుపాయం లేనందున ద్విచక్ర వాహనాలు,ఆటో, వాహనాలు ప్రమాదాలతో కాళ్ళు చేతులు విరిగి తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రిస్టియన్ పల్లి,వీరన్న పేట దగ్గర ఉన్న డబల్ బెడ్ రూమ్ లతో పాటు పాత పాలమూరు లోనూ అనేక సమస్యలు నెలకొన్నాయని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్పందించకుంటే ఈ నెల 25న మహబూబ్నగర్ అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు చేపడుతామన్నారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాజ్ కుమార్, భాను ప్రసాద్, పద్మ, అరుణ,మహమూదా బేగం,యాదమ్మ,అంజమ్మ, లక్ష్మీ, మంగమ్మ పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలతో పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగల ముఠా



**మిడ్జిల్ సూర్య న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో వరుస ట్రాక్టర్ దొంగతనాలు పోలీసులకు సవాలుగా మారాయి. మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన గుల్ల రాములు తన వ్యవసాయ పొలంలో నిలిపిన ట్రాక్టర్ ను ట్రాలి తో సహా సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు.ఇదే నెలలో మరొక రైతు పొలంలో నిలిపిన ట్రాక్టర్ ను కూడా గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. ఇలా వరుస దొంగతనాలు చేసి పోలీసులకు దొంగలు సవాలు విసురుతున్నారు. రైతులు తమ వ్యవసాయ పొలంలో పనులు ముగించుకొన్న తర్వాత రాత్రి వేళలో తమ వాహనాలను అక్కడే ఉంచి ఇంటికి వస్తున్నారు.అదే అదునుగా భావించిన దొంగల ముఠా వరుస చోరీలు చేయడం వలన మండలంలోని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గుల్ల రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు విజ్ఞప్తి చేస్తూ పలు సూచనలు చేశారు. రైతులు రాత్రి వేళలో భద్రత లేకుండా వ్యవసాయ పొలంలో వాహనాలను ఉంచకుండా ఇంటికి తెచ్చుకోవాలి. ఒకవేళ అక్కడే ఉంచే పరిస్థితి వస్తే భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, వీలైతే మీయొక్క వాహనాలకు జిపిఎస్ లు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా రైతులను కోరారు.

## అవమానాలు ఎదిరించి విద్య నేర్పిన మాతృ మూర్తి సావిత్రి బాయి పూలే

### - సిపిఎం సీనియర్ నాయకులు కిల్లే గోపాల్



**పాలమూరు సూర్య న్యూస్:** విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, నిమ్మల వర్గాలకు మహిళలకు చదువు నేర్పిన మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అని సిపిఎం సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ అన్నారు. సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో సావిత్రిబాయి పూల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలయిందన్నారు. భారతీయ సామాజిక ఉద్యమకారిణి, తొలి ఉపాధ్యాయిని, రచయిత్రి, కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన సావిత్రిబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకుని, సామాజిక అసమానపలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు.కార్యక్రమంలో భరత్, ఆంజనేయులు, విజయ్, భగవంతు, భాస్కర్, సురేష్ పాల్గొన్నారు.

## అడ్డాకులలో కందూరు నారాయణ వర్ధంతి వేడుకలు



**అడ్డాకుల, సూర్య న్యూస్ :** అడ్డాకుల ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ కందూరు నారాయణ 22వ వర్ధంతి వేడుకలను అడ్డాకుల మండల కేంద్రంలో మంగళవారం అయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో నారాయణ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. 2004 లో అడ్డాకుల పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడి పదవి విరమణ కార్యక్రమం లో నక్సల్స్ జరిపిన కాల్పుల్లో మృతి చెందిన సంఘటన అప్పట్లో జిల్లాలో సంచలనం రేపింది.ఈ సందర్భంగా అయన సేవలను స్మరించు కున్నారు.

## పదిలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి..

### విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ నరేందర్ సూచన..



**కోస్గి సూర్య న్యూస్:** పదవ తరగతి ఫలితాలలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కోస్గి మున్సిపల్ చైర్మన్ నాగులపల్లి నరేందర్ అన్నారు. మంగళవారం పట్టంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి హాజరై మాట్లాడారు.విద్యార్థులు ఉపాద్యాయులు చూపిన మార్గంలో వెళ్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.పదవ తరగతి లో పాఠశాలను జిల్లాలోనే మొదటి స్థానంలో నిలపాలని అన్నారు.ఈకార్యక్రమంలో కమిషనర్ నాగరాజు, ప్రధానోపాధ్యాయులు కూర శివ రాములు,కౌన్సిలర్లు మాస్టర్ శ్రీనివాస్,గాయత్రి బాలేష్,ఉపాద్యాయులు రాజేందర్ రావు,వసంత,శ్రీనివాస్,శ్రీదేవి,గీతా లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**సూర్య న్యూస్/ ఆత్మకూరు:** ఆత్మకూరు మండల పరిధిలోని తిప్పడం పల్లి గ్రామంలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులుగా చందు మండల విద్యాధికారిగా నరేందర్ డీఈవోగా సోహెల్ ,కలెక్టర్ గా నిహారిక వ్యవహరించినట్లు చెప్పారు. చక్కగా బోధన చేసిన వారికి బహుమతులు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థులు ,పదో తరగతి విద్యార్థులకు వేడుకోలు పలికారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరవింద్ ,శేఖర్ ,అక్తర్ పాషా, బాలయ్య, విజయలక్ష్మి, చంద్రశేఖర్ ,షంషీర్ ,సుగుణ, శివరాజ్ ,లక్ష్మి ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**కోడేరు సూర్యన్యూస్ :** మండల కేంద్రంలోని గ్లోబల్ అక్షరాభ్యాస్ పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరుగా అరహబేగం, డిప్యూటీ కలెక్టర్ గా శ్రావణి, డి ఈ ఓ గా గౌతమ్, ఎం ఈ ఓ గా ఎం. వర్షిత్, హెడ్మాస్టర్ గా రాధిక వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా పాఠశాల చైర్మన్ కొయ్యల శ్రీనివాసులు (అడ్వకేట్) వచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ కర్ణాకర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారన్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులై బోధనలు చేశారు. బోధనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం పిల్లలు వారి అనుభవాన్ని సభా వేదికగా చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొయ్యల శ్రీనివాసులు, ప్రిన్సిపల్ కరుణాకర్, ఉపాధ్యాయులు ఆఫ్రిన్, దీప, మాధవి, సూర్యకళ, సునీత, దివ్య, జిజికల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాటికొండ పాఠశాలలో సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి



**పాలమూరు సూర్య న్యూస్ :** తాటికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళ వారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బైకని బాలు యాదవ్, ఉపాధ్యాయ బృందంతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళు లర్పించారు.సావిత్రిబాయిపూలే సమాజానికి విద్య ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారం అని,విద్య ద్వారానే ఆత్మగౌరవంతో బతక గలమని, ఆమె స్ఫూర్తి తో ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు.కార్య క్రమంలో బహుజన టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పట్నం చెన్నయ్య,పాఠశాల ఉపాధ్యా యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయస్వామి ఆలయ మొదటి వార్షికోత్సవ పూజలు



**లింగాల, సూర్య న్యూస్ :** మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం మొదటి వార్షికోత్సవ వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. చెన్నంపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి తోపాటు ఇతర దేవత మూర్తుల విగ్రహాలను ఎంతో వైభవంగా ప్రతిష్టించి యేడాది కావడంతో సర్పంచ్ లలితా చిరంజీవి ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలు మంగళ వాయిద్యాల మధ్య సాంప్రదాయ రీతిలో ఉదయం విఘ్నేశ్వర పూజలతో ప్రారంభమై హనుమాన్ విగ్రహానికి అభిషేకం, విశేష అలంకరణ తో పాటు 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం, అష్టోత్తర శతనామ పూజా కార్యక్రమాలు చేశారు. వేద పండితులు శాస్త్రోక్తంగా వేదమంత్రాలచే సర్పంచ్ లలితా చిరంజీవి దంపతులు, ఇతర భక్తుల చేత హోమం నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి బంధుమిత్రులు తరలి రావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో దాత నరసింహ గౌడ్ అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలితా చిరంజీవి,ఉప సర్పంచ్ శ్యామలమ్మ, నరసింహ గౌడ్, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జంగం రెడ్డిపల్లి లో ఆముదం క్షేత్రాలను సందర్శించిన ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం. పాలెం శాస్త్రవేత్తలు.



**పదర. సూర్య న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల పరిధిలోని జంగం రెడ్డిపల్లి. కలువలోనిపల్లి గ్రామాలలో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక లో భాగంగా సాగుచేసిన ఆముదం క్షేత్రాలను మంగళవారం నాడు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పాలెం శాస్త్రవేత్తలు పరిశీలించారు. అదేవిధంగా గ్రామ ల లో సాగుచేసిన కంది. వేరుశనగ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆముదము. వేరుశనగ పంటలలో రసం పీల్చే పురుగు ఉద్ధృతిని కందిలో మరక మచ్చ పురుగును గమనించటం జరిగిందని తెలిపారు. వీటి నివారణకు అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలక్టర్ కే సదయ్య. డాక్టర్ సిద్ధప్ప, డాక్టర్ ఈశ్వర్ రెడ్డి. డాక్టర్ మాధురి. రైతు నిరంజన్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి. జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ బాధావత్సంతోష్ పిలుపునిచ్చారు. మంగళవారం అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం జింకుంట గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో అధికారులతో కలిసి వివిధ రకాల పండ్ల మొక్కలను నాటి వాటికి నీరు పోసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు భారీగా విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుష్పలత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సంపూర్ణ పారిశుద్ధ్యానికి అందరు సహకరించాలి. ఇప్పలపల్లి సర్పంచ్ గేమా నాయక్.





**పదర, సూర్య న్యూస్ :** సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ గేమ నాయక్ ప్రజలకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు నాయక్ ప్రజలందరూ సహకరించాలని ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ గేమ నాయక్ ప్రయాణం సూచించారు. ప్రజలందరూ గ్రామపంచాయతీ అమలు చేస్తున్న కార్యక్రమాలకు అందరు సహకరించాలని ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ గేమ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త సేవ నాయక్. వార్డు సభ్యులు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులుపదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి...

### శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్



**కోయిలకొండ సూర్య న్యూస్ :** మండలంలో ఉన్న శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ తెలిపారు. మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీ లోని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ లో ఫేర్వెల్ డేఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ ను జిల్లాలోని గుర్తింపు తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు చదువుకుంటేనే భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అంతకుముందు విద్యార్థులు డీజే పాటలకు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుహార, శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఈ నెల 12 న ప్రజా పాలన పై సర్పంచ్ లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం




నాగర్ కర్నూలు ,సూర్య న్యూస్: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికల్లో భాగంగా మార్చి 12న నిర్వహించబోయే గ్రామ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. మార్చి 12న నిర్వహించబోయే కౌన్సిలర్లు, సర్పంచుల ఒకరోజు శిక్షణ కార్యక్రమం విధివిధానాలపై మంగళవారం హైదరాబాద్ సెక్రటేరియట్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేయడంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచుల పాత్ర చాలా కీలకమని అందువల్ల కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు, సర్పంచులకు మాస్టర్ ట్రైనర్ ల ద్వారా ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటుంచేస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ముందస్తు ప్రణాళిక ప్రకారం పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సూచించారు. రెండు సెషన్లు వారిగా నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమానికి సంబంధిత మంత్రులు, శాసన సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులను సైతం శిక్షణ కార్యక్రమానికి ఆహ్వానించి కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఉదయం శేషన్లో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై అవగాహన కల్పించాలని, అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, విద్యా, వైద్యం పై ప్రభుత్వం ఇస్తున ప్రాధాన్యత, ఆయా పథకాల ద్వారా ఆయా మున్సిపాలిటీలు, గ్రామాల్లో లబ్ధిపొందిన లబ్ధిదారుల వివరాలు, ఇంకా పూర్తి చేయాల్సిన లక్ష్యాల పై అవగాహన కల్పించాలని తెలియజేశారు. మధ్యాహ్నం షెషన్లో బాల్య వివాహాలు, రోడ్డు భద్రత, సామాజిక రుగ్మతలను అరికట్టడం, మున్సిపల్, పంచాయతీరాజ్ చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...., జిల్లాలో మార్చి 12న కొత్తగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు శిక్షణ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని తీగల వేంకటస్వామి గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే ప్రజాప్రతినిధులు అందరికీ ఆహ్వానం పంపడం జరిగిందనీ, మార్చి 12న నిర్ధారిత ప్రణాళిక ప్రకారం శిక్షణ కార్యక్రమం నిర్వహించి విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొత్తగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లకు గుర్తింపు కార్డులు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి వచ్చే ప్రజా ప్రతినిధులకు మధ్యాహ్నం భోజనం సైతం ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగ నాగర్ కర్నూల్ జిల్లాలో మొదటి థీమ్ అయిన పరిశుభ్రత, ఫైళ్ళ క్లియరెన్స్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ప్రతి శాఖ ఆధ్వర్యంలో చేపట్టే పనుల జాబితా వివరాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని, మొదటి థీమ్ కు సంబంధించిన 15వ తేదీ వరకు పెండింగ్ పైన వివరాలను ఎన్ని క్లియర్ చేశారు అనే పూర్తి సమాచారాన్ని అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో నిర్వహించే కార్యక్రమాల వివరాల పనులకు చేపట్టే వాటి కార్యక్రమానికి సంబంధించిన డాక్యుమెంటేషన్ తప్పనిసరిగా నిర్వహించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. ఈనెల 12వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజాప్రతినిధుల శిక్షణా కేంద్రంలో కావలసిన అన్ని మౌలిక వస్తువుల ఏర్పాట్లకు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల జీవి శ్యామ్ ప్రసాద్ లాల్ ఆధ్వర్యంలో కమిటీని కలెక్టర్ ఏర్పాటు చేశారు. శిక్షణా కు కావలసిన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో , అదనపు కలెక్టర్లు జీవి శ్యామ్ ప్రసాద్ లాల్, పి అమరేందర్ జడ్పీ సి ఈ ఓ దేవ సహాయం, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెంచుగూడెం లో ప్రత్యేక వైద్య శిబిరం

### - జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించినప్పుడు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య మరి ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.రవికుమార్ తెలిపారు. మంగళవారం అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలంలోని చెంచుగూడెం లో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, ఐటీడీఏశాఖ ఆధ్వర్యంలో చెంచుగూడెంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ కే రవికుమార్ మాట్లాడుతూ చెంచుల కోసం ప్రతి ఆవాసంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, కావున ప్రజలందరూ ఆరోగ్య స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈరోజు చెంచుగూడెం లో 105 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు, 46 మందికి క్ష వ్యాధి నిర్ధారణ కొరకు సంచార వాహనంలో ఎక్స్రే రే, రక్త పరీక్షలు నిర్వహించారు. అనుమానితులకు క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం వలన వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి వెంటనే చికిత్స ప్రారంభించడం వల్ల క్షయ వ్యాధి పూర్తిగా నయమవుతుందని, క్షయ వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని డి ఎం హెచ్ ఓ తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులు సంపూర్ణ చికిత్స తో పాటుగా, పోషకాహార కిట్టును పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. గర్భవతులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు, అచ్చంపేట ప్రాంతీయ ఆసుపత్రికి ఆరోగ్య పరీక్షలకు వెళ్ళినప్పుడు 102 వాహన సేవలు వినియోగించుకోవాలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ వో డాక్టర్ తారా సింగ్, ఫార్మసీ అధికారి శ్రీనివాసులు,సిహెచ్ఓ విజయ్ కుమార్, అచ్చంపేట డివిజన్ కార్యాలయ సిబ్బంది డిపిఎమ్ఓ మధుమోహన్, అచ్చంపేట డివిజన్ ఉప మలేరియా అధికారి బికులాల్, పర్యవేక్షకులు వెంకటమ్మ, ఉమాదేవి, ఎస్ టి ఎస్ ఆరిఫ్, ఎస్ టి ఎల్ ఎస్ శరత్,ఎం ఎల్ హెచ్ పి రాజేష్, ఏఎన్ఎం సీత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన గ్రామస్తులు

### - ఎంత చెప్పినా పట్టించుకోని మిషన్ భగీరథ అధికారులు

### - సర్పంచ్, ఉప సర్పంచ్ కావడమే మేము చేసిన తప్పా



**కోడేరు, సూర్య న్యూస్:** మండల పరిధిలోని ఎత్తం గ్రామ ప్రజలకు మిషన్ భగీరథ తాగునీటి సరఫరా సక్రమంగా అందడం లేదని మిషన్ భగీరథ అధికారుల వైఖరిని నిరసిస్తూ మంగళవారం గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ (దంపతులు) ప్రజలతో కలిసి ఖాళీ బిందెలతో రాస్తారోకో నిర్వహించారు. గ్రామ ప్రజలకు గత రెండు నెలలుగా మిషన్ భగీరథ నీళ్లు సక్రమంగా సరఫరా కావడం లేదని దీంతో ఆవేదనకు గురైన గ్రామ సర్పంచ్ బొలెమోని లక్ష్మీ ఉపసర్పంచ్ దర్మరాజు (దంపతులు) గ్రామస్తులతో కలిసి మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. మిషన్ భగీరథ అధికారులకు ఎంత చెప్పినా పట్టించుకోవడం లేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యమే ఎత్తం గ్రామ ప్రజల త్రాగునీటి సమస్యకు కారణమైందని వారు పేర్కొన్నారు. ఎత్తం గ్రామానికి సింగయ్ పల్లి నుండి మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతుంది అయితే అట్టి మిషన్ భగీరథ నీటి సరఫరా పైపులైన్లు చాలా దూరం కావడంతో అక్కడక్కడ సమస్యలు ఏర్పడి ఎత్తం గ్రామానికి మిషన్ భగీరథ నీరు చేరేసరికి చాలా ఇబ్బందికరంగా ఉందని వారు తెలిపారు. మిషన్ భగీరథ నీటి పైపుల ద్వారా సింగాయిపల్లి నుంచి సరఫరా చేయడం కాకుండా అట్టి నీటి పైపుల లైనును సమీపంలో ఉన్న సింగోటం గ్రామానికి మార్చాలని వారు కోరారు. అధికారులకు ఇట్టి సమస్యపై ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గా దంపతులమైన మేము ఉండడమే తప్పా అంటూ వారు ప్రశ్నించారు. కొందరు కావాలనే కక్షపూరితంగా వ్యవహరిస్తూ మా గ్రామానికి మిషన్ భగీరథ నీరు అందజేయకూడదనే నెపంతో వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన ఎత్తం గ్రామ ప్రజలకు మిషన్ భగీరథ నీరు అందే వరకు పోరాటం చేస్తూనే ఉంటామని వారు పేర్కొన్నారు.

## వెయ్యి బీడీలకు రూ 400 కూలి పెంచాలి!



**చిన్న చింతకుంట, సూర్య న్యూస్ :** మార్చి 12న చలో చిన్న చింతకుంట బీడీ యాజమాన్యాలకు డిమాండ్ నోటీసు ఇవ్వాలి ! పాత కూలి ఒప్పందం మార్చి 30 వరకే ముగుస్తుంది . కొత్త వేతనం ఏప్రిల్ నుంచి మొదలవుతుంది కావున కార్మికులందరూ మార్చి 12వ తారీకు చిన్న చింతకుంటకు పోరు గర్జన విస్తృత సమావేశం నిర్వహించి బీడీ యాజమాన్యాలకు డిమాండ్ నోటీసువ్వాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ టియుసిఐ జిల్లా అధ్యక్షులు జె ఎన్ దేవదానం పిలుపునిచ్చారు నిత్యవసర ధరలకు అనుగుణంగా కూలి పెంచుకోవాలని కార్మికులు అధిక సంఖ్యలో చిన్న చింతకుంటకు కదిలి రావాలని పిలుపునిచ్చారు దానితోపాటు ఆకు నిర్మాణాలు తగ్గించాలని ప్రావిడెంట్ ఫండ్ లో ఖాతాల్లో పేరు వయసు తప్పులను యాజమాన్యమే సరిచేసి కార్మికులకు రిటైర్మెంట్ డబ్బులు ఇప్పివ్వాలని ఇది యజమానులదే బాధ్యతని హెచ్చరించారు బీడీ కార్మికులకు అందరికీ జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు 12 న గురువారం చిన్నచింతకుంటకు హాస్పిటల్ గ్రౌండ్ కు వందలాది మంది కార్మికులు తరలి రాగలరని కోరుతూ ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏ కొండన్న యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కోళ్ల వెంకటన్న చిన్న చింతకుంట కార్మిక నాయకుడు గుండన్న ప్రెస్ మీటింగులో పాల్గొన్నారు ఇట్లు అభినందనలతో జేఎన్ దేవాదానం

## రేషన్ దుకాణాలు ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేసి రేషన్ అందించాలి. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో గత కొంత కాలం నుండి ఒకే దగ్గర రేషన్ షాపులు చౌక ధరల దుకాణం ఉండడం వలన పట్టణ ప్రాంత ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఆయా రేషన్ షాపులను ప్రజలకు అందుబాటులో కాలనీలలో ఏర్పాటు చేయుటకుఆదేశించడమైనది. రేషన్ షాప్ డీలర్లు అందరూ కూడా ఈ యొక్క రేషన్ షాపులను ఒకే దగ్గర నుంచి ఆయా కాలనీలు వార్డులకు వీలైనంత త్వరగా తరలించి ప్రజలకు అందుబాటులో రేషన్ సౌకర్యాన్ని అందించగలరని మనవి చేస్తున్నాం దీనికి రేషన్ డీలర్లు అందరు కూడా సహకరించాలని టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కోరారు.

## విద్యార్థినీలకు నాణ్యమైన భోజనం అందించాలి మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్



**లింగాల, సూర్య న్యూస్:** ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ మెనూ ప్రకారం విద్యార్థినీలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన లింగాలలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి రికార్డులను,స్టాక్ రూమ్ లో నిత్యవసర సరుకులను పరిశీలించారు. తరగతి గదులతో పాటు వంటగది పరిశుభ్రత పాటించాలని సూచించారు. బోధన సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. విద్యార్థినిలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో రాణించగలరని అన్నారు. విద్యార్థినిలు ఆరోగ్య విద్య పట్ల అవగాహన పెంచుకొని వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే విధంగాఅచూడాలని అన్నారు. మెరుగైన విద్యా బోధనతో చూడాల్సిన బాధ్యత బోధన సిబ్బందిపై ఉందన్నారు. అనంతరం వంటగదికి వెళ్లి విద్యార్థినిలకు అందించే భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తుండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాల శుభ్రత గురించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ శారధ తదితరులు పాల్గొన్నారు.

## తాజాల్దార్ కి కృతజ్ఞతలు తెలిపిన కాలని వాసులు



**అచ్చంపేట, సూర్య టౌన్, న్యూస్:** అచ్చంపేట పట్టణంలో రేషన్ షాపుల మార్పిడి విషయంలో సాయి నాగర్ కాలానికి చెందిన శివ శంకర్ కాలని వాసులతో కలిసి పలుమార్లు తహసీల్దార్ సైదులుకు వినతిపత్రం అందించడం జరిగింది.విషయంపై స్పందించి సాయి నగర్ కాలానికి రేషన్ షాపు మంజూరు చెయ్యడం పట్ల తహసీల్దార్ కి కాలని వాసులు శుభాకాంక్షలు తెలిపారు.కాలని వాసి శివశంకర్ మాట్లాడుతూ ప్రతి నెల రేషన్ బియ్యం తీసుకురావడానికి ప్రజల పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని విన్నవించడం జరిగిందన్నారు.దానికి స్పందించిన అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉదండాపూర్ హామీ నిలబెట్టుకున్నాం

- నిర్వాసితులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం
- సింగిల్ ఫ్యామిలీ పరిహారం రూ.6 నుంచి 18 లక్షలు పెంచాం
- జాయింట్ ఫ్యామిలీ పరిహారం రూ.16 నుంచి 18 లక్షలు చేసాం
- తేడాల్లేకుండా అందరికీ సమానమైన పరిహారం ఇస్తాం
- 2 నెలల్లోనే రూ.374 కోట్ల పరిహారం చెల్లిస్తాం
- ప్లాట్లు కూడా ఉచితంగా రిజిష్టర్ చేసి ఇప్పిస్తాం
- ఇప్పుడు కూడా ప్రాజెక్టు పనులను అడ్డుకుంటే ఊరుకోం
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ





**మహబూబ్ నగర్, (జడ్చర్ల) సూర్య, ప్రతినిధి:** తాను హామీ ఇచ్చిన విధంగానే ఉదండాపూర్ ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్అండ్ ఆర్ ప్యాకేజ్ కింద ఇచ్చే పరిహారాన్ని పెంచామని ఈ నేపథ్యంలో ప్రాజెక్టు పనులను ఎవరైనా అడ్డుకుంటే తాను ఊరుకోనని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. అవార్డు పాసైన తర్వాత పరిహారాన్ని పెంచిన దాఖలాలు ఎక్కడా లేవని కానీ సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ప్రత్యేకంగా ఉదండాపూర్ నిర్వాసితులకే పరిహారాన్ని పెంచారని వివరించారు. జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం క్రిక్కిరిసిన విలేఖరుల సమావేశంలో అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగిల్ ఫ్యామిలీ, జాయింట్ ఫ్యామిలీ అనే తేడాను చూపించి, సింగిల్ ఫ్యామిలీకి రూ.6.5 లక్షలు, జాయింట్ ఫ్యామిలీకి రూ.16 లక్షలు పరిహారంగా నిర్ణయించారని చెప్పారు. మల్లన్నసాగర్ నిర్వాసితుల విషయంలో ఇలాంటి తేడాలు చూపించలేదన్నారు. అయితే ప్రస్తుతం తమ ప్రభుత్వం సింగిల్ ఫ్యామిలీ, జాయింట్ ఫ్యామిలీ అనే తేడా లేకుండా అందరికీ ఒకే పరిహారంగా రూ.18 లక్షలు ప్రకటించిందని తెలిపారు. దీంతో నిర్వాసితులకు రూ. 2 నుంచి రూ.12 లక్షల దాకా అదనపు పరిహారం లభిస్తుందన్నారు. ఇదివరకే పరిహారం మొత్తాలను అందుకున్న వల్లూరు, వల్లూరు తాండాలకు కూడా పెంచిన అదనపు పరిహారాన్ని ప్రభుత్వం అందించనుందని చెప్పారు. పెంచిన పరిహారం కోసం అదనంగా రూ.146 కోట్లతో కలిపి మొత్తం రూ.374 కోట్ల మొత్తాన్ని రెండు నెలల్లోపుగా నిర్వాసితులకు అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా హామీ ఇచ్చారని గుర్తు చేసారు. అదనపు పరిహారం కోసం విడుదల చేసిన జీవో నెంబర్.1 కేవలం ఉదండాపూర్ నిర్వాసితులకు మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసిందని వెల్లడించారు. ఉదండాపూర్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పెంపు సమస్య పరిష్కారమైన నేపథ్యంలో ఉదండాపూర్ ప్రాజుక్టు పనులు సాఫీగా కొనసాగించడానికి అందరూ సహకరించాలని కోరారు. ఇప్పుడు కూడా ఎవరైనా చిల్లర రాజకీయాలు చేసి ప్రాజెక్టు పనులను అడ్డుకోడం జరిగితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. ప్రాజెక్టు పనులకు ఆటంకం కలిగిస్తే గడువు లోపుగా రిజర్వాయర్ పనులు పూర్తి చేయలేమన్నారు. అలాగే నిర్వాసితులకు ఇచ్చే ప్లాట్లను కూడా రిజిష్టర్ చేసి ఇవ్వాలని తాను మంత్రి ఉత్తమ్ ను కోరారని, ఆయన కూడా దీనికి సానుకూలంగా స్పందించారని తెలిపారు. మల్లన్న సాగర్ నిర్వాసితులకు ఇచ్చిన తరహాలోనే ఉదండాపూర్ నిర్వాసితులకు కూడా ప్లాట్లను ప్రభుత్వమే ఉచితంగా రిజిష్టర్ చేసి ఇచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**లింగాల (బల్మూర్), సూర్య న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లాలోని పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బల్మూర్ మండలం జీనుకుంట గ్రామంలో మంగళవారం జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి 8వ విడుత పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యజమానులు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా తప్పనిసరిగా వేయించాలని సూచించారు. పాడి రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కార్యక్రమం నిర్వహిస్తున్నాయని చెప్పారు. నేటి నుంచి వచ్చే నెల 9వ తేదీ వరకు నిర్వహించే టీకాల కార్యక్రమాన్ని జిల్లాలోని 2 లక్షల 50 వేల పశువులకు టీకాలు వేసేలా పశుసంవర్ధక శాఖ అధికారులు పూర్తిస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన 65 టీముల ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాల్లో టీకాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు అందుకు రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందర్భంగా కోరారు. పశువులు వ్యాధుల బారిన పడకుండా టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ సందర్భంగా యజమానుల పశువులకు టీకాలు వేయించారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రోడ్లు, డ్రైనేజ్ క్లీనింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని, గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి పరిశుభ్రత కార్యక్రమాల నిర్వహణపై ఆరా తీశారు. గ్రామంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించి పరిశుభ్రతకు పాటుపడాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, జినుకుంట గ్రామ సర్పంచ్ రంగినేని పుష్పలత, ఉప సర్పంచ్ కాలూరి తిరుపతమ్మ, మండల స్థాయి గ్రామస్థాయి అధికారులు సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## తిప్పలగుట్ట క్వారీ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ



**- హాజరైన రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ హరిప్రియ**

**చిన్న చింతకుంట, సూర్య న్యూస్ :** మండలంలోని అమ్మాపూర్ సమీపంలో గల తిప్పలగుట్టలో క్వారీ ఏర్పాటుపై మంగళవారం పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సమావేశాన్ని నిర్వహించారు. సర్వేనెంబర్ 89 లో లక్ష్మీ,శ్రీ కు చెందిన లీజ్ ఏరియా అయినా 4.95 హెక్టార్ల విస్తీర్ణంలో రాయి కంకర సంవత్సరానికి 90. 970 క్యూబిక్ మీటర్ల మైనింగ్ చేయుటకు ప్రతిపాదించిన క్వారీపై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం ఏర్పాటు చేసినట్లు రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ హరిప్రియ తెలిపారు. క్వారీ సమీపంలోని అమ్మ పూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ పొలాల రైతులు, ఎన్జీవోలు, వివిధ రాజకీయ పార్టీ నేతలతో అభిప్రాయాలను తెలుసుకొని రికార్డ్ చేసుకున్నారు. రైతుల అభిప్రాయాలు క్వారీ ఏర్పాటు వల్ల ఎలాంటి ఇబ్బందులు లేవని మా వ్యవసాయ పొలాలకు రహదారులు ఏర్పాటు చేశారని కొందరు రైతులు తెలిపారు. క్వారీ ఏర్పాటు వల్ల పర్యావరణం దెబ్బతింటుందని సమీపంలోని ప్రసిద్ధ శ్రీ కురుమూర్తి పుణ్యక్షేత్రం ఉందని ఈ క్వారీ వల్ల రాయిని వెలికి తీసేందుకు వాడే బ్లాస్టింగ్ ల వల్ల స్వామివారి ఆలయం దెబ్బతింటుందని మరి కొందరు రైతులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు క్వారీ ఏర్పాటు చేసి పర్యావరణం దెబ్బతినకుండా మొక్కల పెంపకం, స్థానికులకు ఉద్యోగాలు కల్పించి, రైతులు పండించే పంటలకు నష్టం కలగకుండా చూడాలని బ్లాస్టింగ్ సమయంలో సరికొత్త టెక్నాలజీ బ్లాస్టింగ్ సిస్టం ను వాడాలని ఎన్జీవోలు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గతంలో క్వారీలో బ్లాస్టింగ్ వల్ల పర్యావరణం దెబ్బ తినడమే కాకుండా వ్యవసాయానికి తీవ్ర నష్టం ఏర్పడుతుందని వివిధ రాజకీయ పార్టీ నేతలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రైతులు, ఎన్జీవోలు వివిధ రాజకీయ పార్టీల నేతల అభిప్రాయాలను సేకరించినట్లు రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ హరిప్రియ తెలిపారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ నివేదికను సంబంధిత శాఖకు పంపనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ అధికారి రవి, తహసిల్దార్ ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ క్లాసు పరీక్షల్లో విద్యార్థులు మొదటి ర్యాంకు సాధిస్తే 10 వేల పారితోషికం

**- ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం. - టెన్త్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం**



**చిన్న చింతకుంట సూర్య న్యూస్ :** మండలంలోనీ లాల్ కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధాన ఉపాధ్యాయులు మండల విద్యాధికారి పి మురళీకృష్ణ అధ్యక్షతన పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం పదవ తరగతి విద్యార్థుల వీడుకోలు సమావేశం ఏర్పాటు చేయనైనది ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని రక్తి కట్టించారు ఈ సమావేశంలో గ్రామంలోని ఎన్నారై సాయికుమార్ పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్ మరియు పెన్నుల కిట్లను పంపిణీ చేశారు ఎంతమంది విద్యార్థులు మొదటి ర్యాంకు సాధిస్తారో అంతమంది విద్యార్థులకు పదివేల రూపాయలు చొప్పున ప్రకటించారు పాఠశాలలోని ఉపాధ్యాయులు అందరూ కలిసి కూడా పదివేల రూపాయల క్యాష్ ప్రైస్ ను ప్రకటించారు లాల్ కోట గ్రామ వాస్తవ్యులు ప్రముఖ న్యాయవాది మనోహర్ రెడ్డి కూడా మొదటి ర్యాంకు వచ్చిన విద్యార్థులకు ప్రకటించడమైనది కార్యక్రమంలో చివరిగా పదో తరగతి పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితో పాటు వేరువేరు పాటశాలల ఉపాధ్యాయులు శ్రీ నేపాల్, సాయిచరణ్, వెంకట్రాములు సిఆర్పి విజయసింహ గ్రామ యన్ఆర్ఐ సాయికుమార్ కుటుంభ సభ్యులు పాల్గొన్నారు.

## పేదింటి కల ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యం



**మదనాపురం సూర్య న్యూస్:** మదనాపురం మండలం కొన్నూరు తాండ గ్రామంలో, జయమ్మ ఎ/శీ పాత్లావత్ రాజు నాయక్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగింది. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశానురెడ్డి ముగ్గు పొయ్యడం జరిగినది, ప్రజా పాలనలో ఇచ్చిన మాట ప్రకారం పేదవాడి సొంతింటి కల నెరవేరుతున్నందుకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా .అర్హులైన నిరుపేదలందరికి కాంగ్రెస్ ప్రభుత్వం అందించే పథకాలు తప్పనిసరిగా అందచేస్తామని కొన్నూరు తాండ గ్రామ కాంగ్రెస్ పార్టీ, సర్పంచ్ లక్ష్మీనారాయణ తెలిపారు. తందనానంతరం గ్రామంలో డ్రైనేజీ వాటర్ నీరు రోడ్డుపై పారుతుండడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని జెసిబి సహాయంతో గుంత తొలగించడం జరిగింది. రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సెక్రటరీ, ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు ఇందిరమ్మ కమిటీ మెంబర్స్, వార్డ్ మెంబర్స్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆత్మకూరు మున్సిపాలిటీలోని రెండో వార్డు నందు తడి పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా డ్రైనేజీల పూడికతీత మురుగునీరు నిలువ లేకుండా చర్యలు తీసుకోవడం దోమర్ల నివారణకు అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు అదే విధంగా బ్లీచింగ్ పౌడర్ చల్లడం వార్డులో పిచ్చి మొక్కలను తొలగించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ నాగమణి, వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు ,వార్డు కౌన్సిలర్లు, వార్డు అధికారులు, మెప్మా సిబ్బంది ,ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్ ఆకస్మిక తనిఖీ



**చిన్నంబావి సూర్య/ మేజర్ న్యూస్ :** మండలం లోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్ ని వనపర్తి సహాయ ఎస్సీ అభివృద్ధి శాఖాధికారిని శ్వేత ఆకస్మికంగా తనిఖీ చేసి హాస్టల్ మొత్తం నిషితంగా పరిశీలించారు.రికార్డులు క్షుణ్ణశీగా చూశారు. పదవతరగతి విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న వేళ అయ్యింది.ఇది చాలా గోల్డెన్ సమయం.ఒక్క నిమిషం కూడా వేస్ట్ చేయకుండా సద్వినియోగం చేసుకుని కష్టపడి చదవాలి.అందరు నూటికి నూరు శాతం మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి.నేటి చదువే రేపటి బంగారు భవిష్యత్తుకు మార్గదర్శకం. అందరు విద్యార్థులు పాస్ కావడానికి వసతిగృహ అధికారి కూడా తనవంతు కృషి చేయాలని రవీందర్ రెడ్డి కి సూచించారు.వర్కర్స్ కూడా ప్రతిరోజూ హాస్టల్,పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి. ఆహారం తయారు చేసే విషయంలో శుషి, శుభ్రత పాటించాలని వర్కర్స్ నరేష్, గోవిందుకి సూచించారు.

# పెద్ద మందడి కేజీబీవీ లో గుడ్డు వెరీ బ్యాడ్...

**- లోపించిన పారిశుధ్యం.. ముదిరిపోయిన కూరగాయలు..**
**- ఇలా ఉంటే ఫుడ్ పాయిజన్ కాదా..?**
**- పారిశుద్ధ్యం . పౌష్టికాహారం విషయంలో కలెక్టర్ ఆదేశాలు పాటించరా..!**
**- గత వారంలో రెండుసార్లు మండల జిల్లా టీం లు విజిట్ చేసిన గాడిలో పడని నిర్లక్ష్యం..!**








**పెద్దమందడి సూర్య న్యూస్ :** జిల్లాలోని కొన్ని సంక్షేమ వసతి గృహాల్లో పనిచేసే వార్డెన్ లు. కొందరు కేజీబీవీ ఎస్ఓల నిర్లక్ష్యం తారాస్థాయికి చేరింది. జిల్లాలో వరుసగా ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థులు చావు అంచుల దాకా వెళ్లి బ్రతికి బట్ట కట్టినప్పటికీ వసతి గృహాల అధికారుల నిర్లక్ష్యం గాడిలో పడటం లేదు గతంలో అమరచింత కేజీబీవీ . ఇటీవల కొత్తకోట వసతి గృహాల్లో వెలుగుచూసిన ఫుడ్ పాయిజన్ సంఘటనలె ఇందుకు నిదర్శనం గా చెప్పవచ్చు. పెద్దమందడి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థుల కోసం సరఫరా చేసే గుడ్ల మోతాదు చూస్తే అందరూ ముక్కుపై వేలు వేసుకోవాల్సిందే ఇవి కోడి గుడ్లేనా..? ఇంకేమైనా గుడ్ల అనే ప్రశ్న తలెత్తక మానదు.! గుడ్ల ఏజెన్సీ తీసుకున్న వారు డబ్బులకు సరఫరా చేస్తున్నారా దానధర్మంగా గుడ్లను ఇస్తున్నారో ఆ పాఠశాలలో పనిచేసే ఎస్ఓ



కె తెలియాలి. ఇక కూరగాయల విషయానికొస్తే వంకాయలు ముదిరిపోయి ఉండగా ఒక్కో వంకాయ 200 నుండి 250 గ్రాముల వరకు ఉన్నాయి. బీట్ రూట్ ఎండ వేడిమికి మెత్తగా తయారు అయి వంటకు పనికి రాని విధంగా తయారు అయ్యాయి. ఈ కూరగాయల పరిస్థితి చూస్తే ఏ వారం రోజుల క్రితం సరఫరా చేసి ఉన్నట్లు కనిపిస్తున్నాయి. నాణ్యత గల కూరగాయలను సరుకులను గుడ్లను ఏజెన్సీల నుండి తీసుకోవాల్సిన ఎస్ ఓ ఎందుకు ఉదాసీనత ప్రదర్శిస్తుందో అర్థం కాని పరిస్థితి. నాణ్యత లేని సరుకులను ఏజెన్సీ లు సరఫరా చేస్తే వాటిని ఎస్ ఓ లు తిరస్కరించ వచ్చుకూడా పాఠశాల ఆవరణలో ఉన్న బోరు దగ్గర పెద్ద ఎత్తున మంచినీరు లీకై బురద గుంటగా మారి పందులకు ఆవాసంగా తయారయింది. గత వారం రోజుల క్రితం మండల ఉపాధ్యాయుల బృందం. మరియు జిల్లా టీం సభ్యులు కేజీబీవీ లో పరిశీలన వచ్చారు వారికి ఈ సమస్యలు కనిపించకపోవడం విశేషం ప్రతి వసతి గృహాన్ని ఒక అధికారి ఇంచార్జి గా ఉండి సమస్యలను పరిష్కరించాల్సిన అధికారి ఎక్కడున్నారో మరి..? కలెక్టర్ పారిశుధ్యం మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని పక్కా గా ఆదేశాలు ఇచ్చినప్పటికీ సంక్షేమ వసతి గృహాల అధికారులు కస్తూరిబా ఎస్ ఓ లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయం...

**గుడ్లు స్టేట్ ఏజెన్సీ నుండి సరఫరా అవుతున్నాయి..ఎస్ ఓ లక్ష్మీదేవమ్మ :** కసుర్బా పాఠశాలలో గుడ్ల పరిమాణం పై ఎస్ ఓ లక్ష్మీదేవమ్మ మాట్లాడుతూ గుడ్లు జిల్లా ఏజెన్సీ నుండి కాకుండా స్టేట్ ఏజెన్సీ నుండి సరఫరా అవుతున్నాయని జిల్లా అధికారులే వారికి గతంలో చెప్పినప్పటికీ ఏజెన్సీ వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎస్ ఓ తెలిపారు.

# రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి గుండూరు అనిల్**



**లింగాల, సూర్య న్యూస్ :** రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని, వాటి వల్ల భూమిలోని లోపాలను తెలుసు కోవచ్చని మండల వ్యవసాయ అధికారి గుంటూరు అనిల్ అన్నారు. మండల కేంద్రమైన లింగాల రైతు వేదికలో వ్యవసాయ శాఖ సహకారంతో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఏటిఎంఏ) ఆధ్వర్యంలో రైతులకు భూసార కార్డుల ఆధారంగా పంటలకు ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో అనిల్ మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల భూమికి కావాల్సిన ఎరువులను మాత్రమే వాడి అధిక దిగుబడులు పొందవచ్చని సూచించారు. ఎరువుల ఖర్చు తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. రైతులకు భూసార పరీక్షల ప్రాముఖ్యత,మట్టి నమూనాలు ఎలా సేకరించాలి. భూసార కార్డులో ఇచ్చిన సూచనల ప్రకారం పంటలకు ఎరువులు ఎలా వాడాలి అనే విషయాలను వివరించారు. భూసార కార్డు సూచనలను పాటించడం వల్ల ఎరువుల ఖర్చు తగ్గి పంటలు దిగుబడి పెరగడమే కాకుండా భూసారం దీర్ఘకాలికంగా నిలుస్తుందని రైతులకు తెలిపారు. రైతులు తమ వ్యవసాయ పొలాలను తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని భూసార కార్డు సూచనల ప్రకారం ఎరులను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లింగాల సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, ఏటీఎంఏ బిఎఫ్ఏసి సభ్యులు నాగరాజు, వివిధ క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు, పిఏసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.. ఎమ్మెల్యే మేఘారెడ్డి



**ఖిల్లా ఘనపురం సూర్య న్యూస్:** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పాటుపడాలని ఎమ్మెల్యే మెగారెడ్డి, డిసిసి వనపర్తి జిల్లా అధ్యక్షుడు శివసేనారెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన మండల కమిటీ ఎన్నిక కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. మండలంలోని ప్రతి గ్రామంలో కూడా పార్టీ బలోపేతంగా ఉండేందుకు పార్టీ కార్యకర్తలతో పాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మండల పార్టీ అధ్యక్షులు దృష్టి సారించాలని తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ అలాగే బూత్ కమిటీలను కూడా పటిష్టంగా మార్చాలని తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారికే ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. పార్టీ తలపెట్టే ప్రతి కార్యక్రమంలో కార్యకర్తలు భాగస్వాములై ముందుండాలని తెలిపారు. రాహుల్ గాంధీని భావిభారత ప్రధానిగా మార్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆక్షేపించారు.

**సామాజిక మాధ్యమంలో వెనుకబాటు:** సామాజిక మాధ్యమంలో ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజలకు వివరించే క్రమంలో విఫలమైతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సోషల్ మీడియాలో ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధి పనులను పోస్ట్ చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

**పార్టీ కోసం పని చేసే వారికే ప్రాధాన్యత...** డిసిసి అధ్యక్షుడు శివసేనారెడ్డి

పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న వారికే మండల కమిటీలో ప్రాధాన్యత కల్పిస్తామని డిసిసి అధ్యక్షుడు శివసేనరెడ్డి తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులుగా ఉండేందుకు ఆశావాహులతో దరఖాస్తు స్వీకరించారు. పార్టీ నిర్ణయం మేరకు అధ్యక్షుడు నియమించనున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ టి పి సి సి జనరల్ సెక్రెటరీ నందిమల్ల యాదయ్య ఓబిసి జిల్లా అధ్యక్షులు కోట్ల రవి వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాజీ జడ్పిటిసి సభ్యులు రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు విజయకుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిచరణ్ రెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటిఆదిత్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్ రెడ్డి, నాయకులు క్యామ వెంకటయ్య, వెంకట్రావు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ప్రగతి ప్రణాళికను అమలు చేయాలి
## - అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**నవాబుపేట్ సూర్య న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 6నుంచి జూన్12,వరకు 99రోజుల పాటు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన' ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు.మంగళవారం మండలంలోని తీగలపల్లి గ్రామాన్ని ఆయన సందర్శించి ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ కార్యక్రమం10ముఖ్య అంశాలపై శాఖల వారీగా,ఐదు దశల్లో పకడ్బందీగా అమలు కానుందని,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు,ప్రజాసంక్షేమ పథకాలు,క్షేత్రస్థాయి అభివృద్ధి,విద్య,వైద్యం,ప్రభుత్వ కార్యాలయాల పనితీరును మెరుగుపరచడం ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని,ఈ కార్యక్రమాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పారదర్శకంగా,జవాబుదారీతనంతో అమలు చేయాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటి,విద్యార్థులతో ప్రత్యేకంగా సంభాషించారు.ఈ కార్యక్రమంలో జెడ్పిపి సీఈవో వెంకట్ రెడ్డి,ఎంపీడీవో జయరాం నాయక్,ఎంపీఓ భద్రూనాయక్,సర్పంచ్ లక్ష్మమ్మ,పంచాయతీ కార్యదర్శి నరేందర్,ఉపాధ్యాయులు అంగన్వాడి,ఆశ కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అమెండ్మెంట్ బిల్లును విరమించుకోవాలి
## - విద్యుత్ ఉద్యోగుల నిరసన



**పాలమూరు సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఎలక్ట్రిసిటీ అమెండ్మెంట్ బిల్లు 2025 ను విరమించుకోవాలని విద్యుత్ శాఖ ఉద్యోగులు నినదించారు. విద్యుత్ అమెండ్మెంట్ బిల్లు విరమించుకోవాలని కోరుతూ మంగళవారం జిల్లా కేంద్రంలోని మహబూబ్నగర్ సర్కిల్ ఆఫీస్ ముందు టీజీజెఏసి పిలుపులో భాగంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. విద్యుత్ సంస్థ నిర్వీర్య విధానాలు పిరమించుకోవాలని, విద్యుత్ సంస్థను కాపాడాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో జేఏసీ నాయకులు మోహన్ కృష్ణ,జి. స్వామి,బాబ్యా,సోమశేఖర్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం
## - మణికొండ సర్పంచి గోరి రాజేశ్వరి సతీష్



**పాలమూరు సూర్య న్యూస్:** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉండగలుగుతామని మణికొండ గ్రామ సర్పంచ్ గోరి రాజేశ్వరి సతీష్ అన్నారు. మంగళవారం మణికొండ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులతో వీధులు సిసి రోడ్లు శుభ్రం చేయించారు. చెత్తా, పిచ్చి మొక్కలు తొలగించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచి ఆంజనేయులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఎంఈఓ రవీంద్రబాబు




**ధరూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని రేవులపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న వీడ్కోలు సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఎంఈఓ రవీంద్రబాబు మాట్లాడుతూ మార్చి 14 నుండి జరగబోయే 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులు అందరూ హాజరు కావాలని ప్రశాంతంగా భయపడకుండా పరీక్షలు రాయాలని ఒక ప్రణాళికను ఏర్పాటు చేసుకొని పరీక్షలకు సిద్ధం కావాలని ప్రతి ఒక్క విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని గత సంవత్సరంమాదిరిగానే 100% ఫలితాలు తీసుకురావాలని విద్యార్థులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. పరీక్షల సమయంలో ఆరోగ్యాన్ని కూడా జాగ్రత్తగా చూసుకుంటూ నిర్ణీత సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, సందేహాలు ఏమైనా ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని దొడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులే ప్రత్యేక ఆకర్షణగా, ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు తరగతి గదులలో చూడముచ్చటగా పాఠాలను బోధించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్,సీనియర్ జర్నలిస్ట్ యాదిలాల్ జీ,ఉపాధ్యాయులు భానుప్రసాద్,రవిశంకర్ వెంకటేష్ అంగన్వాడి టీచర్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పపువ్వు "ఆరోగ్య మాత్ర"

- గ్లోబల్ బ్రాండ్ గా ఇప్పపూల సారాను తయారు చేయాలి
- తెలంగాణ సాంప్రదాయక సారాగా గుర్తించాలి
- 5 వేల ఏళ్ల నుంచే దేశంలో ఇప్పసారా ఉంది
- ఇప్పసారాతో రాష్ట్రానికీ మరియు గిరిజనులకు ఆదాయం
- ఇప్పసారా సేవనంతో ఆరోగ్యం
- రసాయనాలతో తయారు చేసే సారాకు నేను వ్యతిరేకం
- ఇప్పసారా విషయంగా అసెంబ్లీలో మాట్లాడుతా
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**ఇప్పపువ్వు ఆరోగ్య మాత్ర వంటిది. దీనికి వేల చరిత్ర ఉంది. ఇప్పపువ్వు తో తయారు చేసిన సారా తాగినోడు 110 ఏళ్లు జీవించినట్లు చరిత్ర పుటలు, సైంటిఫికల్ పరిశోదకులు చెబుతున్నారు. మద్యం మత్తులో జోగుతున్న చీఫ్ లిక్కర్ ప్రజల ప్రాణాలను 80 ఏళ్లకే కట్టడి చేస్తుంది. ఈ నేపథ్యంలోనే ప్రజల ఆరోగ్యానికి మేలు చేసే ఇప్పపువ్వు, దాని గురించి వచ్చే ఫలితాలు,దుష్ఫలితాలు గురించి సవివరంగా అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా...**

**మహబూబ్ నగర్, (జడ్చర్ల) సూర్య ప్రతినిధి:** రసాయనాలు ఉపయోగించి తయారు చేసే కల్తీ సారా గురించి తాను మాట్లాడటం లేదని, అడవుల్లో సహజంగా దొరికే ఇప్పపూలతో తయారు చేసే సారాను ప్రమోట్ చేయాలని మాత్రమే కోరుతున్నానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. ఇప్పపూలతో తయారు చేసే సారాతో తెలంగాణ బ్రాండ్ ను క్రియేట్ చేయాలని, తద్వారా అటు ప్రభుత్వానికీ ఇటు ఆదివాసీ, గిరిజనులకు కూడా భారీ ఎత్తున ఆదాయం వచ్చేలా చూడాలని తాను ప్రభుత్వాన్ని కోరనున్నామని తెలిపారు. ఇప్పపూల సారా అనేది తన వ్యక్తిగత ఆలోచన అని, కేవలం తాను గిరిజనుల కోసమే దీని గురించి అసెంబ్లీలో మాట్లాడాలని నిర్ణయించుకున్నానని వివరించారు. జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం క్రిక్కిరిసిన విలేఖరుల సమావేశంలో అనిరుధ్ రెడ్డి తాను సారాపై చేసిన వాఖ్యలకు వివరణ ఇచ్చారు. ఇప్పపూలతో సారా తయారు చేయడం అనేది 5వేల ఏళ్ల క్రితం నుంచే మన దేశంలో ఉందని, అయితే బ్రిటీష్ వాళ్లు మన దేశానికి వచ్చిన తర్వాత వారు తయారు చేసే మద్యాన్ని అమ్ముకోవడానికి ఇప్పసారా తయారీని బంద్ చేయించారని చెప్పారు. గతంలో ఇప్పసారా తాగిన వాళ్లు 115 ఏళ్ల వరకూ బతికే వారని, అయితే ఇప్పుడు తాగుతున్న మద్యం కారణంగా 60 ఏళ్లకే మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయం గురించి తాను ఎంతో పరిశోధన చేసిన తర్వాతనే ఈ విషయాలపై మాట్లాడుతున్నానని తెలిపారు. విదేశాల్లో మన ఇప్పపూల తరహాలోనే తయారు చేసి టకీలా అనే సారా ద్వారా దాన్ని తయారు చేసే దేశం లక్ష కోట్ల ఆదాయాన్ని సంపాదిస్తోందని, అలాగే చైనా, జపాన్ లు కూడా తమ సాంప్రదాయపు మద్యాన్ని తయారు చేసి ప్రప్రంచ వ్యాప్తంగా అమ్ముతున్నాయని అన్నారు. అదే విధంగా సాంప్రదాయకమైన ఇప్పసారా ను కూడా తెలంగాణ రాష్ట్రంలో ప్రమోట్ చేయడం ద్వారా మన రాష్ట్రానికి కూడా లక్ష కోట్ల ఆదాయాన్ని సంపాదించి పెట్టాలని, దాని ద్వారా ఆదివాసీ, గిరిజనులు కూడా ప్రతి యేటా లక్షల రుపాయల ఆదాయాన్ని సంపాదించుకోవాలన్నదే తన లక్ష్యమని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోని నల్లమల తో సహా అటవీ ప్రాంతాల్లో ఇప్పపూలు విస్తారంగా లభిస్తాయని వాటిని సేకరించడం ద్వారా ఆదివాసీ బిడ్డలకు ఉపాధి లభిస్తుందన్నారు. ఇప్పసారాకు ప్రపంచ వ్యాప్తంగా ఒక గ్లోబల్ బ్రాండ్ ఇమేజ్ ను తీసుకురావాలన్నదే తన ఆలోచన అని అనిరుధ్ రెడ్డి చెప్పారు. అయితే రసాయనాలు ఉపయోగించి తయారు చేసే కల్తీ సారా గురించి తాను మాట్లాడటం లేదని ఆయన స్పష్టం చేసారు. చీఫ్ లిక్కర్ గురించి కూడా మాట్లాడబోనన్నారు. బెల్టుషాపులను అరికట్టడంలో సాంకేతిక సమస్యలు ఉన్నాయని, తాను కూడా గతంలో తన నియోజకవర్గంలో వాటిని పూర్తిగా అరికడతానని హామీ ఇచ్చానని, అయితే నిబంధనల ప్రకారంగా 7 బాటిళ్ల కంటే తక్కువ మద్యం ఉన్నప్పుడు వాటిని పట్టుకొని కేసు చేయడం సాధ్యం కాదని చెప్పారు. ఈ లొసుగు ఆధారంగా బెల్టుషాపుల్లో 6 బాటిళ్ల కంటే తక్కువ మద్యాన్ని పెట్టుకొని అమ్ముకుంటున్నారని వాపోయారు. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారమే ఇప్పసారా అని అభిప్రాయపడ్డారు. ఇప్పసారాను ప్రమోట్ చేయాలన్నది గిరిజనులు, ఆదివాసీలకు ఉపాధి కల్పించాలనే తన సొంత ఆలోచన మాత్రమేనని విలేఖరులు అడిగిన ఒక ప్రశ్నకు బదులుగా ఎమ్మెల్యే స్పష్టీకరించారు. ఇప్పసారాతో లాభాలు ఉన్నాయని, అలాగే కొన్ని నష్టాలు కూడా ఉన్నాయని వీటన్నింటిని గురించి తాను అసెంబ్లీలో మాట్లాడుతానని ఈ విషయంలో తప్పొప్పులు ఏమైనా ఉంటే అసెంబ్లీలోనే సరిదిద్దుకుంటానని అనిరుధ్ అన్నారు. తాను ఇప్పసారా గురించి మాత్రమే మాట్లాడితే కొన్ని మీడియా సంస్థలు వాటికి మసాలాలు జోడించి తాను సారా ప్రభుత్వమే అమ్మాలని, సారా దుకాణాలు మళ్లీ తెరవాలని చెప్పినట్లుగా ప్రచారం చేసాయని వాటిలో వాస్తవం లేదని స్పష్టం చేసారు.





## అపరిశుభ్రతమైన హోటల్ నాణ్యత లేని భోజనాలు...



**సూర్య ఉండవల్లి న్యూస్ :** 44 వ జాతీయ రహదారి వెంబడి ఎక్కడబడితే అక్కడ దాబాలు రెస్టారెంట్లు హోటల్లు వెలిసిన. హోటల్ లోనే వ్యర్థ పదార్థాలన్నీ బయటకు పారవేయడంతో పరిసరాలంతా అపరిశుభ్రంగా మారి ఈగలు దోమలు వ్యాప్తి చెంది అనారోగ్య పాలవడానికి అవకాశం మెండుగా ఉంది. డాబాలు రెస్టారెంట్లు హోటల్లు అనుమతులు లేకుండానే నిర్వహణ ఉన్నట్లు సమాచారం. ఎర్రవల్లి నుంచి పుల్లూరు రాష్ట్ర సరిహద్దు వరకు సుమారు 100 రెస్టారెంట్లో. డాబా లో హోటల్లు. నెలకొల్ప బడ్డాయి. రాత్రి పగలు ఎల్లవేళల్లో భోజనాలు బిర్యానీ వంటకాల పేర్లతో పెట్టి అధిక సొమ్ము వసూలు చేస్తున్నారు. వినియోగదారులను నిలువుదపిడి చేస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని విమర్శలు ఉన్నాయి. చ కప్పు దాబాల్లో పగలు పూట 20 రూపాయలు. రాత్రివేళలో 30 రూపాయలు ఇలాగ సమయం సందర్భాన్ని బట్టి నిర్వాహ యజమానులు ఇస్తాను సారంగా ధరలు పెట్టి వినియోదారుల జోబుకు చిల్లులు పెడుతున్నారు. లేపాక్షి రెస్టారెంట్ లో బిర్యానీ 350 రూపాయలు అన్నపూర్ణ హోటల్ లో బిర్యాని 250 రూపాయలు ఈ విధంగా అధిక వసూలు చేస్తున్న సామాన్య వినియోదారులు తినలేని దుస్థితి ఉంది. భోజనాలు రుచికరంగా లేకుండా చెప్పిన రేట్లు చెల్లించాల్సిందే లేకుంటే నిర్బంధం తప్పదు. ఇలాగ 44వ జాతీయ రహదారి వెంబడి పగలు రాత్రి వేళలో నడుపుకోవడానికి ఎటువంటి అనుమతులు లేకుండా నే కొనసాగుతున్నాయి. జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని రాత్రిపూట నడిపే అక్రమాలపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కొడుతున్నారు. రెస్టారెంట్లో యజమానులు నువ్వా నేనా అన్నట్లుగా పోటీపడుతూ గిరాకీలో కూడా ఒకరిని మించి ఒకరి రేట్లు పెంచుకోవడం జరుగుతుంది. ఇదేమిటని ప్రశ్నించే వాడే లేకపోవడంతో వారి ఆగడాలు హద్దు లేకుండా పోయింది. పోలీసుల పర్యవేక్షణ ఉన్న ప్రయోజనం లేదనే నెలనెల మామూళ్లతో సరిపెట్టుకోవడం అలవాటుగా మారింది. పోలీసులు మా మనసులని ఎవరు చెప్పుకుంటారు చెప్పుకోండి అని డిమాండ్ తో హోటళ్ల యజమానులు మాట్లాడుతూ హైవే వెంబడి అన్ని రకాల అక్రమాలు నిలుపు దోపిడీలు జరుగుతున్న పట్టించుకోవడం లేదా విమర్శలు ఉన్నాయి. వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్న నాణ్యత లేని భోజనాలు అధిక ధరలతో నష్టాల పాలవుతున్నామని వారు ఆవేదన వ్యక్తపరుచుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని జాతీయ రహదారి వెంబడి ఉన్న హోటల్లు దాబాలు రెస్టారెంట్ల పై చర్యలు తీసుకోవాలని వినియోగ దారులకు న్యాయం చేయాలని స్థానిక వినియోగదారులు కోరుతున్నారు.

## జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో ప్రతిభ చాటిన ఉప్పేరు విద్యార్థులు

**ధరూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పేరు గ్రామానికి చెందిన విద్యార్థులు గద్వాల లోని ఇండోర్ స్టేడియం లో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో ఉప్పేరు కి చెందిన విద్యార్థులు క్యాడెట్ విభాగం లో శివ వంశీ బంగారు పథకాలు,శిరీష సిల్వర్ మెడల్ కీర్తి చందు బ్రౌంజ్ మెడల్స్ సాధించారు మెడల్ సాధించిన విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర తైక్వాండో జనరల్ సెక్రటరీ మాస్టర్ కె శ్రీహరి అభినందించారు తైక్వాశీడో అసోసియేషన్ సీనియర్ మాస్టర్ శ్రీను రవి మారుతీ రంగస్వామి గణేష్ ప్రవీణ్ పాల్గొన్నారు.



## ఉప్పునుంతలలో పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం



ఉప్పునుంతల, సూర్య న్యూస్: ఉప్పునుంతల మండల కేంద్రంలోని పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షిక క్రీడా దినోత్సవం (గూఅఅఋశ్రీ రాజూశీతీం వీవవ్) మరియు వార్షికోత్సవం (గూఅఅఋశ్రీ ఋఎ) వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం విద్యార్థుల కోలాహలంతో ఉత్సాహభరితంగా మారింది. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ తమ ప్రతిభను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, గ్రామ సర్పంచ్ చింతగాళ్ళ శ్రీనివాసులు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కట్ట అనంత రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో అపార ప్రతిభ దాగి ఉంటుందని, ఇలాంటి కార్యక్రమాలు వారి ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని సర్పంచ్ చింతగాళ్ళ శ్రీనివాసులు పేర్కొన్నారు. వార్షికోత్సవంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నాటకాలు సామాజిక అంశాలను ప్రతిబింబించాయి. విద్యార్థుల అభినయం, సంభాషణలు సభికులను ఆకట్టుకున్నాయి. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో జానపద, దేశభక్తి గేయాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వార్షిక క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, అలాగే విద్యా మరియు ఇతర పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎస్. నర్మద, ఉపాధ్యాయులు నీల శ్రీధర్, పోకల సతీష్, చంద్రశేఖర్, అక్కల శ్యాంసుందర్ గౌడ్, అజ్మతుల్లా, శ్రీనివాసులు, మల్లారెడ్డి, లక్ష్మణ్, గోపి, రాజవర్ధన్ రెడ్డి, కల్పన, శ్యామల గౌరి, బిల్కిస్, కవిత, శ్రీలత, అంజన్ కుమార్ తదితరులు మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు సరైనది కాదు బిఆర్ఎస్ నాయకుడు కొత్తపల్లి రాజేందర్ రెడ్డి



**మరికల్ సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు కొత్తపల్లి రాజేందర్ రెడ్డి మాట్లాడారు కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వన ప్రభుత్వం పేద ప్రజలపై పనులు భారం వేసి సంపన్నులకు పన్ను రాయితీలు ఇస్తుందని అన్నారు ఫలితంగా ప్రజలలు ఉపయోగించే నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. దేశంలో కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసేందుకే ధరలు పెంచుతున్నారని సాధారణ ప్రజలు దరా దరాఘతం వల్ల పడుతున్న ఇబ్బందులను కేంద్ర ప్రభుత్వం గమనించలేకపోతుందని అన్నారు. ఇప్పటికైనా పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

## బీసీ బాలుర వసతి గృహం విద్యార్థులకు వైద్య పరీక్షలు డాక్టర్ మాధవి



**ధరూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సంధ్యా కిరణ్మయి ఆదేశాను సారం ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహమును వైద్యాధికారిని డాక్టర్ మాధవి సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రత గురించి తెలియజేయడం జరిగినది. ముఖ్యంగా పరీక్షల సమయం దగ్గర పడుతుండడంతో విద్యార్థులు ఎవరు కూడా మానసికంగా ఆందోళన చెందవద్దని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ మనోధైర్యంతో పరీక్షలు రాయాలని తెలియజేశారు. విద్యార్థులకు అవసరమైతే 14416 నంబర్ కు ( టెలిమానస్) ఫోన్ చేస్తే మానసిక సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలియజేశారు. అనంతరం వసతి గృహమునందు వంటగదిని వాష్రూమ్స్ పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ నర్సింలు , ఏఎన్ఎం చంద్రకళ, ఆశ వర్కర్ రేణమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించండిసారు



**రాజోలి సూర్య న్యూస్ :** తెలంగాణ చేనేత కార్మిక సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షులు చెరుపల్లి సీతారాములు మాజీ ఎం ఎల్ సి నాయకత్వాన రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, కార్యదర్శి ముషం నరహరి, ఉపాధ్యక్షులు వర్కాల చంద్ర శేఖర్ లతో కూడిన ప్రతినిదివర్గం చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ను తన నివాసంలో కలిసి చేనేత పరిశ్రమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు చేనేత కార్మికుల ఋణమాఫీకి సంబందించిన 16.27 లక్షలు ప్రభుత్వం నుండి వచ్చాయని అందరికి అమలు అవుతాయని అన్నారు. చేనేతపై తీసుకున్న ఋణమాఫీ ఫైల్లు బ్యాంకు వారు లేవంటున్నారని అధికారులు వాటిని పరిశీలించి బ్యాంకు వారు ఇచ్చిన లేఖను ఆధారంతో అధికారులు ఋణమాఫీ చేయాలని కోరారు. త్రిఫ్ట్ పథకంలో ప్రభుత్వం రెండు నెలలు మాత్రమే డిపాజిట్ చేసింది నెలలు గడుస్తున్నా మిగితావి వేయలేదు. చేనేత కార్మికులు నెల వారిగా డిపాజిట్ చేస్తున్నారు. చేనేత కార్మికుల బ్యాంకు అకౌంట్ లో వెంటనే త్రిఫ్ట్ పథకంలో ప్రభుత్వం జమ చేయాలని కోరారు. గతంలో ఉన్న యార్న్ సబ్సిడీ (చేనేత కు చేయూత )స్థానంలో నేతన్న భరోసా పథకం ప్రకటించి నేటి వరకు అమలు జరుపలేదు. చేనేత కార్మికునికి 2000/- అనుబంధ కార్మికులకు ఇద్దరికీ 500/- జమ చేస్తూ నేతన్న భరోసా పథకం వెంటనే అమలు జరుపాలని కోరారు. నేతన్న భీమా పథకంలో 59 సంవత్సరాల లోపల వారికి ఇన్సూరెన్స్ కంపెనీలు ఇస్తున్నారు. 59 పైబడిన చేనేత కార్మికులకు ఎక్స్ గ్రేషియో 5 లక్షలు టెస్కోలో డబ్బులు లేవని ఏడాదిన్నర నుండి ఇవ్వడం లేదు. షరతులు లేకుండా నేతన్న భీమా పథకం వెంటనే ఇవ్వాలని మరియు గతంలో ఉన్న ఐ సి ఐ సి హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ పథకం చేనేత కార్మికులకు ఉపయోగకరంగా ఉండేది. అది కాస్తా కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. దాని స్థానంలో చేనేత కార్మికులకు రాష్ట్ర పథకం హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ అమలు చేయాలని వెనుక బడిన తరగతుల, షెడ్యూల్ కులాల, తెగల, సాంఘిక సంక్షేమ శాఖ, మైనార్టీ గురుకులాలకు టెస్కో నుండి చేనేత వస్త్రాలను ఇప్పటి వరకు కొనుగోలు చేస్తున్నట్లుగానే భవిష్యత్ లో కూడా కొనుగోలు చేయాలని వినతి పత్రం అందజేశారు. మంత్రి గారు స్పందించి సంబందించిన అధికారులతో మాట్లాడుతామని అన్నారు. వినతి పత్రంలో చేనేత పారిశ్రామిక సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ ఋణం మాఫీ చేయాలని, చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, చేనేత కార్మికులకు హౌస్ కం వర్క్ షెడ్ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇవ్వాలని ప్రతి చేనేత కార్మికుడికి పెట్టుబడి సాయం కింద వడ్డీ లేని ఋణం 5 లక్షలు రూపాయలు ఇవ్వాలని జియో టాగ్ వేసిన చేనేత కార్మికులకు త్రిఫ్ట్ పథకం అమలు చేయాలని అర్హులైన చేనేత కార్మికులకు వేస్తున్న జియో టాగ్ నిరంతర ప్రక్రియగా కొనసాగాలని చేనేత వస్త్రాలకు డూప్లికేట్ ను అరికట్టాలి వస్త్ర నిల్వలను టెస్కో ఖరీదు చేయాలి. చేనేతకు 11రకాల వస్త్రాలను రిజర్వ్ చేసిన చేనేత రిజర్వేషన్ చట్టాన్ని ఖచ్చితంగా పూర్తి స్థాయిలో అమలు చేయాలి. గద్వాల జిల్లా రాజోలి, నల్లగొండ జిల్లా చండూర్, నకిరేకల్ లో వర్షాకాలంలో మగ్గం గుంటలోనికి ఊటనీరు చేరిన చేనేత కార్మికులకు స్థాండ్ మగ్గాలు ఇవ్వాలి మరియు హౌస్ కం వర్క్ షెడ్ ఇందిరమ్మ పథకం కింద మంజూరు చేయాలని కోరనైనది. రద్దయిన కేంద్ర ప్రభుత్వ పథకాలను తిరిగి పునరుద్ధరణ జరిగేటట్లు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరామని తెలంగాణ రాష్ట్రచేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు వనం శాంతి కుమార్ తెలియజేసారు.

## ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్‌ను విజయవంతం చేయండి.



**నర్వ సూర్య న్యూస్:** నర్వ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భారతదేశంలో అతిపెద్ద క్రీడా వేడుకగా నిర్వహిస్తున్న ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పాలమూరు పార్లమెంట్ పరిధిలో పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ ఆధ్వర్యంలో అన్ని మండలాలు మరియు నియోజకవర్గ కేంద్రాల్లో పార్లమెంట్ స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో క్రికెట్, కబడ్డీ, కోకో, వాలీబాల్, పరుగు పందెం వంటి క్రీడలను నిర్వహిస్తూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యమని అన్నారు. 16 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల పురుషులు మరియు మహిళలకు వేర్వేరుగా పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మార్చి 9 నుండి 24 వరకు క్యూ ఆర్ కోడ్ (స్కానర్) ద్వారా లేదా ప్రతి మండలంలో నియమించిన ఇన్‌చార్జి ద్వారా క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 9 నుండి 24 వరకు మండల, నియోజకవర్గ మరియు పార్లమెంట్ స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్వ మండల ప్రధాన కార్యదర్శి విజయ్ రామ్, మండల ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు పసుల నీరజ్, మాజీ మండల అధ్యక్షుడు శ్రీధర్ శెట్టి, బూత్ అధ్యక్షులు కిష్టారెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు డా. వెంకటేశ్వర రావు, చాకలి బొజ్జన్న, వావిల్ల వెంకటేశ్వర రెడ్డి, వాసా సతీష్, రాయికోడ్ శ్రీనివాస్ రెడ్డి, పెద్దకడుమూరు శ్రీనివాస్ రెడ్డి, హోటల్ హనుమంత్ రెడ్డి, తీలేటి రాంరెడ్డి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## నర్వ బీసీ కమ్యూనిటీ హాల్ లో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు....



**నర్వ సూర్య న్యూస్:** నర్వ మండల కేంద్రంలోని బీసీ కమ్యూనిటీ హాల్‌లో నర్వ గ్రామ బీసీ అధ్యక్షులు జి. ఐలన్న ఆధ్వర్యంలో మహనీయురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్యాభివృద్ధికి సమాజంలో సమానత్వం కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. సమాజ పురోగతికి ఆమె చూపిన మార్గం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నర్వ మండల బీసీ అధ్యక్షులు సుధీర్, నర్వ గ్రామ ఉపసర్పంచ్ డి. అజయ్, నర్వ గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ వెంకటేశ్వరరావు, వాల్మీకి సంఘ జిల్లా నాయకులు గడ్డం నరసింహ, జిల్లా దండోరా అధ్యక్షులు జి. వెంకటయ్య, నర్వ మండల యువజన సంఘం అధ్యక్షులు డి. అయ్యన్న, దండోరా నాయకులు శరణప్ప, శంకర్, అలాగే వివిధ కులాల నాయకులు, కమ్మరి సంఘం అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నర్వ గ్రామ బీసీ అధ్యక్షులు జి. ఐలన్న పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## అయిజలో అర్ధరాత్రి దుశ్చర్య: అంబేద్కర్ విగ్రహం వేలు విరగొట్టిన దుండగులు







**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో గుర్తుతెలియని దుండగులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదు; ఆయన దేశానికే గర్వకారణం. అటువంటి మహనీయుని విగ్రహాన్ని అవమానించడం అంటే దేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను అవమానించడమే. ఈ విగ్రహ ధ్వంస ఘటన సామాజిక వర్గాల్లో తీవ్ర ఆవేదనను, ఆగ్రహాన్ని నింపింది. అయిజ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని రాత్రి వేళల్లో గుర్తుతెలియని దుండగులు లక్ష్యంగా చేసుకున్నారు. విగ్రహం యొక్క కుడి చేతి చూపుడు వేలును విరగ్గొట్టి, విగ్రహ స్వరూపాన్ని దెబ్బతీశారు. సమాజంలో అశాంతిని రేకెత్తించాలనే కుట్రతోనే ఇటువంటి విద్రోహ చర్యలకు పాల్పడుతున్నట్లు స్పష్టమవుతోంది. ఉదయం పూట ఈ విషయం వెలుగులోకి రావడంతో స్థానికులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఈ ఘటనపై వార్త తెలియగానే స్థానిక ప్రజా సంఘాలు, దళిత సంఘాలు మరియు సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున స్పందించారు. అంబేద్కర్ సర్కిల్ వద్ద బైఠాయించి, తమ నిరసనను వ్యక్తం చేశారు. కేవలం విగ్రహాన్ని దెబ్బతీయడం మాత్రమే కాకుండా, ఒక వర్గం ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే ఈ చర్య వెనుక ఉన్న ఉద్దేశమని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు పోలీసులకు సమర్పించిన వినతిపత్రంలో ప్రధానంగా రెండు అంశాలను ప్రస్తావించారు, నిందితులను తక్షణమే పట్టుకుని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రధాన కూడళ్లలో ఉన్న మహనీయుల విగ్రహాల వద్ద రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి అని స్థానిక నాయకులు డిమాండ్ చేశారు. అయిజ పోలీసులు వెంటనే రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఎస్సై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిస్తున్నామని, సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులను పట్టుకుంటామని హామీ ఇవ్వడం వల్ల నిరసనకారులు కొంత శాంతించారు. ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర అత్యంత కీలకం అని , విగ్రహాలను ధ్వంసం చేయడం వల్ల సిద్ధాంతాలను చెరిపివేయలేరు. కానీ, ఇటువంటి చర్యలు సమాజంలో అలజడిని, వర్గాల మధ్య వైషమ్యాలను పెంచుతాయి. ప్రతి ఒక్కరూ మహనీయుల పట్ల గౌరవం కలిగి ఉండాలి. ప్రభుత్వం మరియు పోలీసులు కఠినంగా వ్యవహరించి, ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడే వారికి తగిన గుణపాఠం చెప్పినప్పుడే సమాజంలో శాంతి నెలకొంటుంది. భవిష్యత్తులో ఇటువంటి అపచారాలు జరగకుండా సామాజిక చైతన్యం కూడా అవసరం అని ప్రజా సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
11 మార్చి 2026

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### గ్రామీణ బ్యాంక్ మేనేజర్ బి. రమేష్ బాబు



**మల్దకల్ సూర్య న్యూస్:** సైబర్ నేరాలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ బి. రమేష్ బాబు సూచించారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం డిజిటల్ బ్యాంక్ లావాదేవీలు, పొదుపు, సైబర్ నేరాలు, ఓటిపి విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తపై అవగాహన కల్పించారు. పిల్లల భవిష్యత్ కోసం పొదుపు తప్పనిసరి అన్నారు. అనవసరపు ఖర్చులు తగ్గించి టీజీబీలో అందుబాటులో ఉన్న పొదుపు, తదితర పాలసీలను ఎంపిక చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో రీజినల్ ఆఫీసర్ సిహెచ్ చెన్నకేశవులు, ఫీల్డ్ ఆఫీసర్ కె. రాహుల్, గ్రామ ఉపసర్పంచ్ చాపల కండ్ల కర్రెన్న,గ్రామ పంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి,గ్రామ పెద్దలు, గ్రామ మహిళలు, సంఘము సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి విద్యాలయంలో ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు



**పెబ్బేర్ సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోని జాగృతి విద్యాలయం ప్లే స్కూల్ లో మంగళవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ గోవిందు. ప్రిన్సిపల్ పుష్పవతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసుకొచ్చిన ఫుడ్ ఐటమ్స్ వీటిలో ఆరోగ్యానికి హానికరం లేని ప్రోటీన్స్ గల ఫుడ్ ఐటమ్స్ తయారుచేసుకొచ్చిన విద్యార్థులను. స్కూల్ యజమాన్యం అభినందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ . ఏడవ వార్డు కౌన్సిలర్ శివ సాయి. టి.ఆర్ ఏ ఎస్ ఎం ఏ వైస్ ప్రెసిడెంట్ .వి చంద్రశేఖర్ ఆచారి. పాల్గొని విద్యార్థులు. తెచ్చిన ఐటమ్స్ ని స్వీకరించి విద్యార్థులను. వారు అభినందించారు. మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ నీ స్కూల్ యాజమాన్యం శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో. డిస్ట్రిక్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ శివకుమార్ . మార్కెట్ డైరెక్టర్ వి రామన్ గౌడ్ . పాఠశాల ఉపాధ్యాయులు. విద్యార్థుల తల్లిదండ్రులు. పాల్గొన్నారు

### బిజ్వారం రోడ్డు వేశారు... మట్టి వేయడం మరిచారు



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామం నుండి సంఘాల రోడ్డు వరకు బీటీ రోడ్లు వేశారు కానీ సైడ్ కు మట్టి వేయడం మరిచారు. దీంతో పలువురు ప్రయాణికులు రోడ్లు సైడ్ కు వెళ్లి క్రిందపడి గాయాల పాలవుతున్నారు. రోడ్డు ప్రక్కన ఆర్ ద ఫీటు వరకు తగ్గు ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. సైడ్కు మట్టి వేస్తే ఇబ్బందులు ఉండవని ఆర్ అండ్ బి అధికారులకు సూచిస్తున్నారు.

### బాల్య మిత్రులు కౌన్సిలర్ కు ఘన సన్మానం



**పెబ్బేరు. సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన వల్లపురెడ్డి సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి దంపతులను వారి నివాసంలో పదవ తరగతి మిత్రులు మంగళవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. పెబ్బేరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1989-90 విద్యా సంవత్సరంలో వారంతా కలిసి చదువుకున్నారు. ప్రజాసేవ కోసం కౌన్సిలర్ గా పోటీ చేసి గెలుపొందిన దంపతులను మిత్రులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో 10వ తరగతి మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండానే ఎగరాలి...

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ...డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి ...**

**- ఖిల్లా గణపురం.పెద్ద మందడి మండలాల్లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం...**





వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ : కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన సంస్థ గతంగా బలోపేతం అవ్వాలని, ఇందులో గ్రామ అధ్యక్షులతోపాటు బూత్ కన్వీనర్ల పాత్ర చాలా ప్రధానంగా ఉంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖిల్లా ఘణపురం, పెద్దమందడి మండలాల్లో ఏర్పాటుచేసిన మండల కమిటీ ఎన్నిక కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు పార్లమెంట్ లీడర్ ఆఫ్ అపోజిషన్ రాహుల్ గాంధీ గారిని బావి భారత ప్రధాని గా చేసింతవరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్విరామంగా శ్రమించాలని అందుకు ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న గ్రామ మండల స్థాయి కమిటీలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని వారన్నారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా నాయకులుగా పార్టీ తరఫున ఏర్పాటు చేసే వివిధ విభాగంలో ఉండే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ పార్టీపరమైన ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని, పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని వారు సూచించారు పార్టీ నాయకులుగా కార్యకర్తలుగా గ్రామ అధ్యక్షులుగా మండలాధ్యక్షులుగా వివిధ ఆర్గనైజేషన్ లో ఉండి పార్టీ కార్యక్రమాల పట్ల మనకెందుకులే అనే ధోరణిని విడనాడాలని, మనకెందుకులే అనుకునే వారెవరు కూడా రాజకీయంగా రాణించలేరని, అలాంటి వారి సహవాసంలో మనం ఉండకూడదన్నారు నాకేంటి అనే ధోరణి వదిలేసి నేనున్నాగా అంటూ పార్టీ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అందరం కలిసి ముందుకెళ్తే గ్రామాల్లో మనకు ఎదురుపడే వారే లేరని ప్రతిపక్షాలన్నింటికీ పాతర వేయవచ్చునని వారన్నారు గ్రామాల్లో ఎల్లవేళలా అందుబాటులో ఉండి పార్టీ కోసం పనిచేసే వారికి మొదటి ప్రాధాన్యత మొదటి ప్రాధాన్యత ఉంటుందని వారు తెలిపారు సామాజిక మాధ్యమాల్లో వెనకబడి పోతున్నామని ప్రభుత్వం చేసే పనులను గ్రామంలోని ప్రతి గడపకు చేరవేయాల్సిన బాధ్యత మనకుందని వారు సూచించారు ఈ సందర్భంగా వారు ఖిల్లా ఘణపురం మండలం, పెద్దమందడి గ్రామ అధ్యక్షులకు సంబంధించినటువంటి ఆశావాహుల పేర్లను వారు సేకరించారు అధ్యక్ష పదవి కోసం ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు దరఖాస్తు చేసుకోవడంతో దరఖాస్తుదారుల వివరాల పూర్వాపరాలను పరిశీలించి కమిటీని త్వరలోనే ప్రకటించినట్లు వారు తెలిపారు తెలిపారు కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ జర్నల్ సెక్రెటరీ నందిమల్ల యాదయ్య, ఓ బి సీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు సోలిపురం రవీందర్ రెడ్డి, వెంకటస్వామి, రమేష్ గౌడ్, వేణుగోపాలకృష్ణ, మండలాధ్యక్షులు విజయ్ కుమార్, పెంటయ్య యాదవ్, సాయి చరణ్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, క్యామ వెంకటయ్య, వెంకట్రావు, ఐ సత్య రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య , న్యాయవాది తిరుపతయ్య, నందిమల్ల త్రినాథ్, మొగిలి సత్య రెడ్డి, చీర్ల జనార్ధన్, టైలర్ రవి, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వృద్ధుల సంక్షేమ చట్టాలపై వారికి అవగాహన కల్పించాలి..

**- పిల్లను వృద్ధ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు..**

**- జిల్లా అదనపు కలెక్టర్ కిమ్యు నాయక్..**



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** వృద్ధుల సంక్షేమ చట్టాలపై సమాజంలో అవగాహన కల్పించి, వృద్ధులకు తగిన న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఛాంబర్లో సీనియర్ సిటిజన్స్ జిల్లా స్థాయి కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సీనియర్ సిటిజన్స్ సమస్యలపై కమిటీ సభ్యులతో చర్చించారు. సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యులు సమాజంలో వృద్ధులు కుటుంబ పరంగా ఎదుర్కొంటున్న సమస్యలపై పలు కీలక సూచనలను చేశారు. సమాజంలో వృద్ధులైన తల్లిదండ్రులను పిల్లలు పట్టించుకునే విధంగా సంరక్షించుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కమిటీ సభ్యులు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో తల్లిదండ్రుల బాధ్యత పిల్లలపై ఉందన్నారు. జిల్లాలో వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను కమిటీ సభ్యులు తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. ప్రభుత్వం తరపున అట్టి సంవత్సరం పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. వృద్ధుల సమస్యలపై ఇప్పటి వరకు 127 ఫిర్యాదులు రాగా వాటిలో 65 పరిష్కరించామన్నారు, మిగిలిన ఫిర్యాదులు పలు దశల్లో ఉన్నాయన్నారు. వృద్ధుల కోసం జిల్లాలో డే కేర్ సెంటర్ ను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యుల సూచన మేరకు సమాజంలో వృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలదేనని తెలియజేసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కళాజాత బృందాల ద్వారా మరియు ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారికి సూచించారు. సమావేశంలో డి.ఎస్.పి బాలాజీ నాయక్, డిఎంహెచ్వో సాయినాథ్ రెడ్డి, డి డబ్ల్యు ఓ సుధారాణి, ఆర్డీఏ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా మరియు నానో డి ఏ పి పై రైతులకు అవగాహన

**- మండల వ్యవసాయ అధికారి ఢాకేశ్వర్ గౌడ్**




**చిన్నంబావి సూర్య/ మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్దమారూరు రైతు వేదికలో నానో యూరియా మరియు నానో డి ఏ పి వాడుకోవడం వల్ల మెరుగైన కిరణజన్య సంయోగ క్రియ సామర్థ్యం, మెరుగైన సామర్థ్యాన్ని మరియు పంట దిగుబడిని పెంచుతుంది. నేల గాలి నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుంది. జీవ సురక్షితం మైన మరియు పర్యావరణానికి అనుకూలమైనది. మరియు రవాణా సులభం. వాడే విధానము రెండు నుంచి నాలుగు మిల్లి లీటర్లలో లీటర్ నీళ్లలో కలుపుకొని ఆకులపై పిచికారి చేసుకోవలెను. 500ఎశ్రీ బాటిలు ఒక యూ రియా బస్తాకు సమానము. మొక్కల ద్వారా మెరుగైన శోషణ కొరకు ఉదయం లేదా సాయంత్రం వేలలో పిచికారి చేయాలి. ఒక ఎకరా కి 250-500 ఎశ్రీ బాటిల్ ని పిచికారి చేసుకోవాలి. తయారీ తేదీ నుండి24 నెలల లోపు ఉపయోగించండి. ముఖానికి మాస్కు ధరించండి. పిల్లలు మరియు జంతువులకు దూరంగా ఉంచండి. ఈ కార్యక్రమంలో ఏవో డాకేశ్వర్ గౌడ్, ఏఈఓ నారియా నాయక్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## వివిధ పార్టీల నుండి జనసేన పార్టీలో భారీగా చేరికలు



**కృష్ణ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని గుడెబల్లూర్ గ్రామంలో పూజారి కృష్ణమూర్తి ,చక్రవర్తి గడిపేటి ఆంజనేయులు చొరవతో రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్య లు మక్తల్ జనసేనపార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ యువకులు జనసేనపార్టీ ఆశయాలు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి క్రియాశీల్ సభ్యత్వం తీసుకొని పార్టీ కండువా కప్పుకుని పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ... గుడెబల్లూర్ గ్రామ యువకులు రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ బలంగా ఉన్న ప్రతిపక్షాలు కాదనుకొని ఒక అడుగు ముందుకు వేసి జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పార్టీ ని రాజకీయం లాభాపేక్ష లేకుండా పార్టీ నడుపుతున్న వైనం చూసి స్వచందంగా పార్టీ లో చేరారు అని అన్నారు. మును ముందు మనమంతా యువకులం అందరం కలిసి పార్టీ బలోపేతం కోసం ప్రజల సమస్యల కోసం తెలంగాణ సామాజిక న్యాయం కోసం పోరాడాలని ఇంటింటికి జనసేన పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లాలని ప్రజలకు మనవంతుగా అండగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవడంగా ప్రతి ఒక్కరూ క్రియా శీల సభ్యత్వం తీసుకోవాలని పార్టీ కోసం పని చేసే జనసైనికి కోసం మన పవన్ కళ్యాణ్ ఐదు లక్షల ఇన్స్యూరెన్స్ పథకం తీసుకొచ్చారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క జనసైనికుడు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. పార్టీ లో చేరినవారు. పూజారి కృష్ణమూర్తి ,గడిపేటి ఆంజనేయులు,చాపలి శ్రీకాంత్, రవి,బాబు,ఆనంద్ ,తేజ,సబయ్య, గిర్క మాదేవ్,శేఖర్,వెంకటేష్,కృష్ణ, వెంకటేష్ ,దేవు రాజు తదితరులు ఉన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ..



**కోస్గి సూర్య న్యూస్:** ఈనెల 14 నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ప్యాడ్, పెన్నులు, పెన్సిల్, స్కేల్, పౌచ్, ప్రవేశ పత్రం కవర్, రబ్బరు, మొదలగు వస్తువులు వితరణ చేయడం జరిగినదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని సర్జఖాన్ పేట్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు ఉమమహేశ్వర్ రెడ్డి తండ్రి కీర్తిశేషులు నర్సిరెడ్డి రిటైర్డ్ టీచర్ గారి స్మారాకార్థం ప్రతి సంవత్సరము పరీక్ష కార్యాలయ విద్యార్థులకు అవసరమైన పరీక్ష సామాగ్రిని ఇతర చేయడము హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పుష్పమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూతనివ్వడం మరియు ఎక్కువ మార్కులు సాధించేటందుకు దోహదపడే ప్రోత్సాహకాలు ప్రకటించడం స్ఫూర్తినియమని అన్నారు. ఈ పరీక్షలలో పాఠశాల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచే మొదటి పదిమందికి ప్రతి ఒక్కరికి 5000 చొప్పున ప్రోత్సకాలు ప్రకటిస్తున్నట్లు పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయుడు కృష్ణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రదర్శన కనపరిచే మొదటి విద్యార్థికి పదివేల రూపాయలు గ్రామ సర్పంచ్ మౌనిక హరీష్ గౌడ్ ప్రకటించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు నవీన్ మాట్లాడుతూ ప్రోత్సాహాలతో కూడ విద్యార్థులలో పోటీతత్వాన్ని పెంపొందించాలని భావించడము హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వినోద్, సాయప్ప,ఆశప్ప, రాములు, శ్రీనివాస్,నర్సింలు, గంగావతి, మాధవి మరియు లలిత పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ద్వారనే సత్వర న్యాయం

**- జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి**
**- కొట్టుకుంటే ఒకరే గెలుస్తారు, రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారు.**
**- రాజీ మార్గమే - రాజ మార్గం.**



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే అప్పుడే సమసిపోతాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారుఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మార్చ్ 28వ తేది వరకు నారాయణపేట జిల్లా కోర్టు, కోస్గి కోర్టు,మక్తల్ కోర్టులలో "జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కక్షిదారులకు పోలీసులు అందుబాటులో ఉంటారని ఈ నెల 28వ తేదీ వరకు జాతీయ లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని, న్యాయస్థానం ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

## నిరుపేదల ఇంటికి భూమి పూజ

## మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక ఎనిమిదో వార్డులోని శరదబి జమ్మన మంజూరైన 'ఇందిరమ్మ ఇంటి' నిర్మాణానికి చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై, వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసార్ మిథున్ రెడ్డి కౌన్సిలర్ శివ ప్రసాద్ రెడ్డి, మన్యం,సాయి రెడ్డి, మోతె రాములు, ముస్తాక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సులభంగా ప్రజల వద్దకు చేరాలి.

**- ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై మార్చి 12న తేదీన ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం.**
**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.**





**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు మరింత సులభంగా చేరాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై మార్చి 12వ తేదీన ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారుమంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు హైదరాబాద్ నుంచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారుఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, ఫైల్ క్లియరెన్స్, మార్చి12న సర్పంచ్, కౌన్సిలర్ లకు ఏర్పాటు చేయనున్న శిక్షణ కార్యక్రమంపై సుదీర్ఘంగా చర్చించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధుల పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వం నిర్వహిస్తున్న మొదటి కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో వారి భాగస్వామ్యం కీలకంగా ఉంటుందని శిక్షణ కార్యక్రమంలో కార్యచరణ ఉద్దేశం ప్రతి ఒక్కరికి అర్థమయ్యే విధంగా తెలియజేయాలన్నారు. ప్రభుత్వం ప్రాధాన్యత పది థీమ్స్ ప్రధాన అంశాలపై ప్రజా ప్రతినిధులు వారి పాత్రను స్పష్టంగా వివరిస్తూ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారునారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి, శ్రీను లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ గది నుంచి ఈ సమావేశానికి హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 12న ప్రారంభమయ్యే శిక్షణ తరగతులకు గాయత్రీ ఫంక్షన్ హాల్ సిద్ధం చేసి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మార్చి 12వ తేదీన స్థానిక ప్రజా ప్రతినిధులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రతి ప్రజా ప్రతినిధికి ఆహ్వానం అందేలా చర్యలు తీసుకున్నామని అన్నారుప్రోటోకాల్ ప్రకారం వివిఐపి, వి.ఐ.పి. లకు ఆహ్వానం అందేలా జాగ్రత్తలు పాటించినట్లు అన్నారు. శిక్షణ కార్యక్రమానికి వచ్చే ప్రజా ప్రతినిధులకు అవసరమైన ఆహారం, ఇతర ఏర్పాట్లు కూడా కల్పించామని, ఆడియో, వీడియో వ్యవస్థ సరిగ్గా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఉదయం సెషన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ, 10 థీమ్స్ లో వివిధ శాఖల ద్వారా చేపట్టే పనులు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంపై అవగాహన కల్పిస్తామని, లంచ్ అనంతరం పిఆర్ చట్టం, మున్సిపల్ చట్టంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డిఎస్పీ లింగయ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తుపదార్థాల బారి నుండి యువతను కాపాడాలి - కలెక్టర్ కుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** జిల్లాలో మత్తు పదార్థాలు,డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టి,డ్రగ్స్ మత్తు పదార్థాల వ్యసనాల నుంచి విద్యార్థులు, యువతను కాపాడేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పోలీసు, విద్య, ఎక్సైజ్, మహిళా శిశు సంక్షేమ, డ్రగ్ కంట్రోల్, వైద్య ఆరోగ్య, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మత్తు పదార్థాల దుర్వినియోగాన్ని నియంత్రించేందుకు శాఖల వారీగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఆమె సూచించారు. ప్రత్యేకంగా విద్య, వైద్యం, పోలీసు, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ప్రతి నెల కనీసం ఐదు పాఠశాలల్లో మత్తు పదార్థాల వ్యసనం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహించి, పోలీసు శాఖ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ అందించి అవసరమైతే పునరావాస కేంద్రాలకు పంపాలని సూచించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ అధికారులు జనవరి--ఫిబ్రవరి నెలల్లో 375 గ్రాముల గంజాయి, 325 గ్రాముల ఆల్ఫాజోల్ మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి మూడు కేసులు నమోదు చేసి చేసినట్లు అధికారులు వెల్లడించారు. అలాగే 2025 సంవత్సరంలో మత్తు పదార్థాల అక్రమ రవాణాకు సంబంధించి మొత్తం 41 మందిపై 21 కేసులు నమోదు చేసి 8.976 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని అధికారులు తెలిపారు. గంజాయి సహా ఇతర హానికర మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు వాహనాల తనిఖీలు, నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని పోలీసు మరియు ఎక్సైజ్ శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. మత్తు పదార్థాల వ్యసనానికి వ్యతిరేకంగా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సమగ్ర కార్యాచరణ రూపొందించి ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ, మండల, జిల్లా స్థాయిల్లో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యా శాఖ అధికారులు పాఠశాలల్లో చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతి పాఠశాలలో 6 నుండి 9వ తరగతి విద్యార్థుల కోసం "ప్రహరీ" క్లబ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి తరగతి నుంచి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసి వారి ద్వారా పాఠశాలలో మత్తు పదార్థాల వ్యసనం మరియు దాని దుష్ప్రభావాలపై ఇతర విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, డి.సి.ఆర్.బి డి.ఎస్.పి రమణారెడ్డి,మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గాంధీ నాయక్, సీఎంఒ సుధాకర్ రెడ్డి, వైద్య కళాశాల,వివిధ జూనియర్,డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు. 18

## ఈనెల13న గో వృషభ కళ్యాణం

**- అనంత శ్రీ గోశాల ట్రస్టు సభ్యులు జగన్మోహన్ కులకర్ణి**



**నాగర్ కర్నూల్ ,సూర్య న్యూస్:** నాగర్ కర్నూల్ మునిసిపాలిటీ పరిధిలోని ఎండబెట్ల గ్రామంలో ఈనెల 13న గో వృషభ కళ్యాణం నిర్వహిస్తునట్లు అనంత శ్రీ గోశాల ట్రస్టు సభ్యులు జగన్మోహన్ కులకర్ణి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 13 వతేది శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి దంపతులచే గో వృషభ కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గో వృషభ కళ్యాణం అనంతరం రైతులకు గోదానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ,ఎంపీ మల్లు రవి ,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ,జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు ,మున్సిపల్ చైర్మన్ తీగల సునింద్ర కుమార్ ,వైస్ చైర్మన్ బాదం రమేష్, స్థానిక కౌన్సిలర్ అర్జునయ్య హాజరవుతున్నట్లు తెలిపారు. వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య నిర్వహించే కార్యక్రమానికి గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి ప్రతినిధి, వనపర్తి, వనపర్తి టౌన్, వనపర్తి రూరల్, పాన్‌గల్
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, అమ్రాబాద్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : గద్వాల ప్రతినిధి, గద్వాల టౌన్, ఎర్రవల్లి చౌరస్తా, వడ్డేపల్లి, మానోపాడు, గట్టు
నారాయణపేట్ జిల్లా : నారాయణపేట రూరల్, కొత్తపల్లి, ఊట్కూర్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757